


RNI NO:TELTEL/ 2023/89546

# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక



## విలేకరులు కావలెను


సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326



రంగారెడ్డి | సంపుటి : 3 | సంచిక : 112 | పేజీలు : 12 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | శుక్రవారం 29 ఆగస్టు 2025 | వెల : 4/-

# ప్రభుత్వ కుట్రలను తిప్పికొట్టండి

- స్థానిక సంస్థల ఎన్నికల ఓటరు జాబితాపై కేటీఆర్ కీలక వ్యాఖ్యలు
- బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు అప్రమత్తంగా ఉండి ప్రభుత్వ కుట్రలను తిప్పికొట్టాలని పిలుపు
- బీఆర్ఎస్ సానుభూతిపరులు, కార్యకర్తల ఓట్లను ఉద్దేశపూర్వకంగా తొలగించే కుట్రకు కాంగ్రెస్ ప్రభుత్వం పాల్పడవచ్చు
- ఓటర్ జాబితాలో పేరు లేని వారు తమ అభ్యంతరాలను చెప్పుకోవడానికి తక్కువ గడువు విధించడం ఈ అనుమానాలకు బలం చేకూరుస్తుంది
- ప్రభుత్వం పన్నుతున్న కుట్రలను మీడియా సమావేశాల ద్వారా ప్రజల దృష్టికి తీసుకెళ్లాలి


# అధికారులు అప్రమత్తం



- వర్షాలు, వరదలు, ఉత్పన్నమైన పరిస్థితులుపై సీఎం రేవంత్ సమీక్ష
- వరద ప్రభావిత జిల్లాల్లోని అధికారులను అప్రమత్తం చేయటంతో పాటు తక్షణం చేపట్టాల్సిన సహాయక చర్యలపై ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలి
- స్థానికంగా ప్రజలను అప్రమత్తం చేయడమే కాకుండా సహాయక చర్యలను ముమ్మరం చేయాలి

**హైదరాబాద్**

రాష్ట్రంలో పలు జిల్లాల్లో కురుస్తున్న భారీ వర్షాలు, వరదలు, ఉత్పన్నమైన పరిస్థితులు, సహాయక చర్యలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జూబ్లీహిల్స్ నివాసంలో సమీక్ష నిర్వహించారు. ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార్క, మంత్రి శీతక్క, తెలంగాణ చీఫ్ సెక్రటరీతో పాటు, ఉన్నతాధికారులతో మాట్లాడి పరిస్థితిని సమీక్షించారు. వరద ప్రభావిత జిల్లాల్లోని అధికారులను అప్రమత్తం చేయటంతో పాటు తక్షణం చేపట్టాల్సిన సహాయక చర్యలపై ఎప్పటికప్పుడు పర్యవేక్షిం చాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ప్రజలను అప్రమ త్తం చేయడ మే కాకుండా సహాయక చర్యలను ముమ్మరం చేయాలని చెప్పారు.



## 50 కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్

- ట్రక్కుల్లో కుళ్లిపోతున్న 50 కోట్ల ఖరీదైన యాపిల్స్
- వర్షాలు, కొండచరియలు విరిగిపడడం వల్ల హిమాచల్ ప్రదేశ్‌లో పరిస్థితి దారుణం
- వేల సంఖ్యలో రోడ్డుపై వాహనాలు
- కీలకమైన నిత్యావసరాలు తీసుకెళ్తున్న ట్రక్కులు చాలా రోజుల నుంచి కదలడం లేదు
- దీంతో ఢిల్లీ, ఎన్సీఆర ప్రాంతానికి సరఫరా దెబ్బతిన్నది
- చండీఘడ్-మనాలీ హైవేపై పలు ప్రాంతాల్లో రోడ్డు బ్లాక్

## వాణిజ్యం ఇప్పుడో ఆయుధం

టారిఫ్‌లపై రఘురాం రాజన్ కీలక వ్యాఖ్యలు

“టారిఫ్‌ల భారం భారత్‌కు ఓ మేలుకొలుపు లాంటిది

ఏ దేశంపైనా విస్తృతంగా ఆధారపడకూడదు

యూఎస్‌తో వాణిజ్యం కొనసాగిస్తూనే ఐరోపా, ఆఫ్రికా వంటి దేశాలపైనా దృష్టి సారించాలి



# మూసీ మాస్టర్ ప్లాన్



- సీఎం రేవంత్‌రెడ్డి కీలక ఆదేశాలు
- గేట్ వే ఆఫ్ హైదరాబాద్, గాంధీ సరోవర్ అభివృద్ధితో పాటు జంక్షన్ల ఏర్పాటు, రోడ్ల అభివృద్ధిపై అధికారులకు సీఎం పలు సూచనలు
- వచ్చే వందేళ్ల అవసరాలను దృష్టిలో ఉంచుకుని మూసీ నదీ పరివాహక అభివృద్ధి
- అభివృద్ధి పర్యావరణహితంగా ఉండేలా ప్రణాళికలు
- త్వరగా డీపీఆర్ సిద్ధం చేసి పనులు మొదలు పెట్టాలి

**హైదరాబాద్**

మూసీ రివర్ డెవలప్‌మెంట్‌పై జూబ్లీహిల్స్ నివాసంలో తన నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, పరిశ్రమల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ జయేశ్ రంజన్, సిఎం సెక్రటరీ మాణిక్ రాజ్, ఏంఎఅండ్‌యూడీ సెక్రటరీ (హెచ్ఎండీఏ ఏరియా) ఇలంబర్తి, హెచ్ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, ఎఫ్‌సీడీఏ కమిషనర్ కె. శశాంక, హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్‌బి ఎండీ అశోక్ రెడ్డి, ఎంఆర్‌డీసీఎల్ ఎండీ ఈవీ నర్సింహారెడ్డి, జెఎండీపీ గౌతమి, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి, ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు. మూసీ రివర్ డెవలప్‌మెంట్ మాస్టర్ ప్లాన్‌ను అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. గేట్ వే ఆఫ్ హైదరాబాద్, గాంధీ సరోవర్ అభివృద్ధితో పాటు జంక్షన్ల ఏర్పాటు, రోడ్ల అభివృద్ధిపై అధికారులకు సీఎం పలు సూచనలు చేశారు. సిగ్నల్ రహిత జంక్షన్లను ఏర్పాటు చేయాలన్న సీఎం.. వచ్చే వందేళ్ల అవసరాలను దృష్టిలో ఉంచుకుని మూసీ నదీ పరివాహక అభివృద్ధి జరగాలన్నారు. గాంధీ సరోవర్ అభివృద్ధికి సంబంధించి పలు డిజైన్లను పరిశీలించిన సీఎం రేవంత్.. అభివృద్ధి పర్యావరణ హితంగా ఉండేలా ప్రణాళికలు ఉండాలని సూచించారు. మీరాలం చెరువు అభివృద్ధి, ఐకానిక్ బ్రిడ్జ్ నిర్మాణ - మిగతా3లో

## ఆన్‌లైన్ గేమింగ్ చట్టానికి 30న తొలి పరీక్ష!

- ఆన్‌లైన్ గేమింగ్ పరిశ్రమ తీవ్ర ఆందోళన, ప్రతిపక్షాల అభ్యంతరాలను పట్టించుకోకుండా ఆన్‌లైన్ గేమింగ్ నిషేధ చట్టాన్ని తీసుకొచ్చింది కేంద్రం
- అయితే ఈ చట్టానికి న్యాయస్థానంలో తొలి పరీక్ష ఎదురుకాబోతోంది
- డబ్బు ప్రమేయం లేని ఈ-స్పోర్ట్స్‌కు మాత్రమే చట్టబద్ధత ఉంటుంది
- మానసికోల్లాసం, నైపుణ్యాభివృద్ధి కోసం సోషల్, ఎడ్యుకేషన్ గేమ్స్‌ను ఆడుకోవచ్చు.







## చైనా పర్యటనకు ప్రధాని మోదీ

- జిన్‌పింగ్‌తో ద్వైపాక్షిక సమావేశం
- టియాంజిన్ లో జరగనున్న షాంఘై సహకార సంస్థ శిఖరాగ్ర సమావేశంలో పాల్గొననున్నారు.
- తొలిరోజు అంటే ఆగస్టు 31న చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో మోదీ ద్వైపాక్షిక సమావేశం నిర్వహించనున్నట్లు సంబంధిత వర్గాలు తాజాగా వెల్లడి
- ప్రధాని మోదీ చైనాలో పర్యటించడం ఏడేళ్లలో ఇదే తొలిసారి.

# అసెంబ్లీలో కాళేశ్వరం ఫైట్

- కాళేశ్వరం ప్రాజెక్టు కుంగుబాటుపై వేసిన జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదిక ఈపాటికే రాష్ట్ర ప్రభుత్వానికి అందింది
- ఈ నెల 30 నుంచి.. అసెంబ్లీ తాజా సెషన్ మొదలవబోతోంది
- స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు.. కాళేశ్వరం కమిషన్ నివేదిక మీద కూడా ఈసారి చర్చించబోతున్నారు.
- 29న కేబినెట్ మీటింగ్, 30నుంచి అసెంబ్లీని సమావేశ పరచాలని డిసైడ్ అయ్యింది రేవంత్ సర్కార్.



# వానలతో అతలాకుతలం

- వర్షం ధాటికి కొండ ప్రాంతాల నుంచి విపరీతంగా వరద
- పెద్ద పెద్ద భవనాలు కుప్ప కూలిపోయాయి
- వంతెనలు ధ్వంసమయ్యాయి
- గ్రామాలకు గ్రామాల మధ్య సంబంధాలు తెగిపోయాయి.



**హైదరాబాద్**

ఆకాశానికి చిల్లుపడ్డట్టు.. వరుణ దేవుడికి పట్టరాని కోపం వచ్చినట్టు.. కుండ పోత వాన.. జోరైన జడివాన.. మిన్నూ మన్నూ ఏకం చేసే విధంగా వర్షం కురిసింది. వర్షం ధాటికి కొండ ప్రాంతాల నుంచి వరద విపరీతంగా వచ్చింది. చెట్లు కొట్టుకు వచ్చాయి. రోడ్లు నామరూపాలు లేకుండా పోయాయి. పెద్ద పెద్ద భవనాలు కుప్ప కూలిపోయాయి. వంతెనలు ధ్వంసమయ్యాయి. గ్రామాలకు గ్రామాల మధ్య సంబంధాలు తెగిపోయాయి. జమ్మూ కాశ్మీర్, హిమాచల్ ప్రదేశ్ లో ప్రస్తుతం విపరీతంగా వర్షాలు కురుస్తున్నాయి. కొద్దిరోజుల క్రితమే ఈ రాష్ట్రాలలో క్లౌడ్ బరస్ట్ చోటుచేసుకుంది. వర్షాలు విపరీతంగా కురవడంతో ఈ రాష్ట్రాలలో విపరీతమైన నష్టం చోటుచేసుకుంది. కనివిని ఎరుగని స్థాయిలో జమ్ము కాశ్మీర్, హిమాచల్ - మిగతా3లో

# ఇది ప్రకృతి విపత్తు.. ప్రభుత్వం అండగా ఉంటుంది

**సమస్యల పరిష్కారానికి అధికారులు అందుబాటులో ఉన్నారు**
**సహాయక చర్యల్లో జిల్లా యంత్రాంగం పనితీరు అభినందనీయం**
**నష్ట పరిహారానికి ప్రతిపాదనలు సిద్ధంచేయాలని సీఎస్ కు ఆదేశం**
**జిల్లా యంత్రాంగం ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ పరిస్థితిని సమీక్షించాలి**
**చిన్న సమస్య వచ్చినా అధికారులు వెంటనే స్పందించాలి**
**- సీఎం రేవంత్ రెడ్డి**





**రామాయంపేట,ఆగస్టు28(సూర్యరేఖ)** భారీ వర్షాలు వరదల కారణంగా ప్రజలకు ఏ చిన్న సమస్య వచ్చినా తక్షణమే స్పందించి సహాయక చర్యలు ముమ్మరం చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం మెదక్ జిల్లా ఎస్పీ కార్యాలయానికి ముఖ్యమంత్రి చేరుకొని అధికారులతో జిల్లాలో భారీ వర్షాలు వరదలపై సమీక్షించారు.సీఎం మాట్లాడుతూ.. ఆకస్మికంగా సంభవించేవే ప్రకృతి విపత్తులు అని,అటువంటి విపత్తులు సంభవించినప్పుడు జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండి ఎటువంటి ఆస్తి,పంట,ప్రాణ నష్టం జరుగకుండా చూడాల్సిన బాధ్యత ఉందన్నారు.యుద్ధ ప్రాతిపదికన పంచనష్టం,ఆస్తి నష్టం,ప్రాణ నష్టాన్ని అంచనాలకు అనుగుణంగా నష్టపరిహారానికి ప్రతిపాదన సిద్ధం చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావును చరవాణి ద్వారా ఆదేశించారు. మెదక్ జిల్లాలో భారీగా వర్షాలు వరదలు ముంచెత్తుతున్న కారణంగా వాగులు చెరువులు ఉదృతంగా ప్రవహిస్తున్నందున ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.డిజాస్టర్ మేనేజ్మెంట్లో భాగంగా వరద నష్టాలను అంచనాలు వేస్తూ శాశ్వత ప్రతిపదికన హై లెవెల్ బ్రిడ్జీలు కట్టడానికి చర్యలు తీసుకోవాలన్నారు.పంట నష్టాన్ని అంచనా వేసినప్పుడు ఫోటో క్యాప్చర్, వీడియో క్యాప్చర్ ద్వారా జిల్లాలో జరిగిన సమగ్ర వివరాలను భద్రపర్చాలని సూచించారు.వర్షపాత నమోదు వివరాలను ఎప్పటికప్పుడు అంచనా వేస్తూ ప్రజలకు పలు జాగ్రత్తలు తీసుకునేలా అవగాహన కల్పించాలన్నారు. జిల్లాల యూరియా కొరత విషయంలో బఫర్ స్టాక్ డిస్ప్లే చేస్తూ ఉన్నామని రైతులు రాబోవు పంటలకు కూడా ఇప్పటి నుండే యూరియా కొనుగోలు చేయడం వద్ద కొరత ఏర్పడుతుందని,నానో యూరియాపై రైతులకు అవగాహన పెంపొందించాలన్నారు.భారీ వర్షాలు వరదల సహాయక చర్యల్లో జిల్లా యంత్రాంగం పనితీరు అభినందనీయమని ముఖ్యమంత్రి అన్నారు.అనంతరం వరద ప్రవాహానికి సంబంధించిన ఫోటో ఎగ్జిబిషన్ను సీఎం సందర్శించారు.ముఖ్యమంత్రి వెంట రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్,మెదక్ ఎంపీ రఘునందన్ రావు,ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు,మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ఆన్‌లైన్ పెట్టుబడుల మోసాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**పెట్టుబడి పేరుతో మహిళ నుండి రూ.6.37 లక్షల సైబర్ మోసం**
**ఎస్సై ఎస్ రాజశేఖర్**

**మందమర్రి,ఆగస్టు28(సూర్యరేఖ)** పెట్టుబడులకు గ్యారెంటీ లాభాలు వస్తాయని,నమ్మకమైన కంపెనీల పేర్లతో నకిలీ ఆఫర్లు ఇస్తూ ప్రజలను మోసం చేస్తున్న సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని పట్టణ ఎస్సై శివనీతి రాజశేఖర్ పట్టణ ప్రజలకు సూచించారు.పోలీస్ స్టేషన్ లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్సై మాట్లాడుతూ..ఇటీవల మందమర్రి పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక ఆన్‌లైన్ పెట్టుబడి మోసం వెలుగులోకి వచ్చిందని పట్టణంలోని ప్రాణహిత కాలనీ (షిర్కే) కి చెందిన ఒక మహిళ సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోయి సుమారు ఆరు లక్షల ముప్పై ఏడు వేల ఏడు వందల అరవై రూ.6,37,760 పోగొట్టుకున్నారని తెలిపారు.ఆమెకు జరిగిన మోసం తీరును వివరిస్తూ మే నెలలో మూడోవ తేదీన బాధితురాలు తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో పెట్టుబడి పెడితే డబ్బు రెట్టింపు అవుతుందని అనే ఒక ప్రకటన చూసి నమ్మిన ఆమె అట్టి లింక్‌పై క్లిక్ చేయడంతో సైబర్ నేరగాళ్లు బాధితురాలిని టెలిగ్రామ్ యాప్‌లో చేరమని సూచించారని మొదట నమ్మకం కలిగించడానికి,బాధితురాలి ఖాతాలో రూ.5,000 జమ అయినట్లు చూపించారని,కానీ ఆ డబ్బును విత్ డ్రా చేసుకోవడానికి వీలు కాలేదని, మీ అకౌంట్ వివరాలు మా వద్ద ఉన్నాయని,మరింత డబ్బు పంపకపోతే నష్టపోతారని మాయమాటలు చెప్పి ఒత్తిడి చేయడంతో వారి మాటలు నమ్మిన బాధితురాలు,తన బ్యాంకు ఖాతాతో పాటు,తన స్నేహితుల ద్వారా కూడా నగదును వారు చెప్పిన వేర్వేరు గుర్తు తెలియని బ్యాంకు ఖాతాలకు నగదు బదిలీ చేశారు. బాధితురాలు వారి గుర్తింపును అడుగగా తాము "నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్"నేషనల్ క్రైమ్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ నెట్‌వర్క్" కు చెందినవారమని నమ్మించడానికి కొన్ని నకిలీ పత్రాలను టెలిగ్రామ్ ద్వారా పంపించారని,పంపిన డబ్బు తిరిగి ఇవ్వమని కోరగా ఆమె అకౌంట్ హోల్డ్‌లో ఉందని,మరిన్ని డబ్బులు పంపితేనే అన్‌హోల్డ్ చేస్తామని చెప్పి మరింత డబ్బు గుంజడానికి ప్రయత్నించారని,ఈ ఘటనపై బాధితలు నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ (ఎన్ సి ఆర్ పి) లో ఫిర్యాదు చేయగా,కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టడం జరిగిందని ఎస్సై తెలిపారు.పై ఘటనను దృష్టిలో పెట్టుకుని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, కష్టపడి సంపాదించుకున్న డబ్బును సైబర్ నేరగాళ్లపాలు చేయవద్దని హెచ్చరించారు. అధిక రాబడి ఆశ చూపితే నమ్మవద్దని,సోషల్ మీడియాలో వచ్చే "డబ్బు రెట్టింపు చేస్తాం"," తక్కువ సమయంలో అధిక లాభాలు" వంటి ప్రకటనలను అస్సలు నమ్మవద్దని అపరిమితమైన లాభాలు ఎవరూ ఇవ్వలేరని గ్రహించాలని, అపరిచితులతో ఆర్థిక లావాదేవీలు వద్దని టెలిగ్రామ్ వాట్సాప్ ఇన్‌స్టాగ్రామ్ వంటి మాధ్యమాల ద్వారా పరిచయమయ్యే గుర్తు తెలియని వ్యక్తులు చెప్పిన ఖాతాలకు డబ్బులు పంపవద్దని,నకిలీ పత్రాలతో జాగ్రత్త వహించాలని ప్రభుత్వ సంస్థలైన ఎన్ఎస్ఈ,ఆర్బీఐ,సిబిఐ లాంటి మొదలైన పేర్లతో పంపే నకిలీ గుర్తింపు కార్డులు,పత్రాలు చూసి మోసపోవద్దని,ఒత్తిడికి లొంగి డబ్బు పంపమని ఎవరైనా ఒత్తిడి చేస్తే,అది కచ్చితంగా



మోసమని గ్రహించి,వెంటనే సంభాషణను ఆపివేయలని యాప్‌ల డౌన్‌లోడ్‌లో జాగ్రత్త వహించాలని,గుర్తు తెలియని వ్యక్తులు పంపే లింక్‌లపై క్లిక్ చేసి,ఎలాంటి యాప్‌లను డౌన్‌లోడ్ చేయవద్దని పోలీసుల సూచనలు జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు.ఒకవేళ మీరు పొరపాటున సైబర్ మోసానికి గురైతే,ఏ మాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే జాతీయ సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ నంబర్ 1930 కి కాల్ చేయలని,అలాగే వెబ్‌సైట్‌లో ఫిర్యాదు నమోదు చేయలని,మోసం జరిగిన మొదటి గంటలో ("గోల్డెన్ అవర్") ఫిర్యాదు చేస్తే, డబ్బును తిరిగి పొందే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని ప్రజలందరూ సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండి,తమను తాము కాపాడుకోవాలని,ఇతరులకు సైతం అవగాహన కల్పించాలని ఎస్సై రాజశేఖర్ కోరారు.

# వరదలో కొట్టుకుపోయిన ఆటో....

**- ఇద్దరు గల్లంతు...**

**కొల్చారం,ఆగస్టు28(సూర్య రేఖ):** ఉధృతంగా వచ్చినవరద నీరు ఇద్దరి ప్రాణాలను తీసింది.ఆటోలో కాలువ దాటుతుండగా వరదలో కొట్టుకుపోయారు. దాదాపు నాలుగు గంటలపాటు ప్రాణాలతో కొట్టుమిట్టాడారు.దురదృష్టం వెంటాడి వరద ఉధృతికి స్తంభం కూలిపోవడంతో ఇద్దరు గల్లంతైన ఒకరి మృతదేహం లభ్యమైంది.మెదక్ జిల్లా హవేలీ ఘనపూర్ మండలం రాజీపేట గ్రామానికి చెందిన యాదాగౌడ్,సత్యనారాయణలు మెదక్ హాస్టల్ లోఉన్న పిల్లలను తీసుకు వచ్చేందుకు ఆటోలో వస్తుండగా వాడి,రాజీపేట బ్రిడ్జిపై నుంచి వరద పారుతుంది.ఓ మోస్తారులో



నీటి ప్రవాహం ఉండడంతో ఆటో వెళ్తుందన్న భావనతో ఆటో తీశారు.అదే సమయంలో పై నుంచి ఉధృతంగా వరదరావడంతో ఇద్దరు కొట్టుకుపోయారు.అదే వేగంలో వాగులో ఉన్న స్తంభం ఎక్కి దాదాపు నాలుగు గంటల పాటు సహాయం కోసం చూశారు.ఉధృతంగా వాగు పారుతుండడంతో ఇద్దరు ఉన్న స్తంభం




కూలిపోయింది.దీంతో నీటిలో కొట్టుకుపోయారు. వారిలో సత్యనారాయణ మృతదేహం లభ్యం కాగా యాదా గౌడ్ కోసం గాలిస్తున్నారు.మృతుల కుటుంబాలను మాజీ మంత్రి పరామర్శించారు.


## అకాల వర్షానికి కూలిన ఇండ్లు



**చేగుంట,ఆగస్టు28(సూర్యరేఖ)** ఎడతెరిపి లేకుండా గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు చేగుంట మండల పరిధిలోని చిన్నశివన్నరు గ్రామానికి చెందిన చాకలి ముత్యాలు ఇల్లు భారీ వర్షానికి నేలమట్టమయింది. ఈ సందర్భంగా మాజీ సర్పంచు కోటరీ అశోక్ మాట్లాడుతూ..ఇండ్లు కూలిపోయిన బాధితులకు పునరావాసం కల్పించేలా కృషి చేస్తామని తెలిపారు.జిల్లలో భారీ వర్షాలు ఉన్నందున పురాతన ఇండ్లలో ఉన్నటువంటి ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.

## కొలువుదీరిన గణనాథులు..

**వాడవాడలా నవరాత్రోత్సవాలు..**
**మండపాల్లో ప్రత్యేక పూజలు..**
**పాల్గొన్న ప్రజాప్రతినిధులు,ప్రముఖులు**







**రాజేంద్రనగర్,ఆగస్టు28(సూర్యరేఖ)**ముక్కోటి దేవతల తొలి పూజలందుకునే లంభోదరుడు భక్తులను ఆశీర్వదించేందుకు విచ్చేశాడు. రాజేంద్రనగర్ నియోజకవర్గంలో ఎడతెరపి లేకుండా వర్షాలు కురుస్తున్నప్పటికీ బుధవారం గణేష్ నవరాత్రోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. పట్టణాలతో పాటు ఊరురా.. వాడ వాడలా అందంగా ముస్తాబైన మండపాల్లో గణనాథుడు కొలువుదీరాడు.భక్తులు తొలి రోజు విగ్నేశ్వరుడి ప్రార్ధన,ఫల,పుష్ప పత్రాలతో ప్రత్యేక పూజలు చేశారు.రెండో రోజు గురువారం గణేష్ మండపాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గణేశ్ మహరాజ్‌కి జై,జైబోలో ఏకదంతుడికి వంటి నినాదాలతో గణేశ్‌డి మండపాలు మార్మోగుతున్నాయి.అత్యంత భక్తిశ్రద్ధలతో వినాయక చవితి పర్వదినాన్ని ప్రజలు సంబురంగా జరుపుకుంటున్నారు.కాటేదాన్ బంగారు మైసమ్మ దేవాలయంలో ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ పూజ కార్యక్రమాలలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...గణేశ్ నవరాత్రోత్సవాలను భక్తులు శాంతియుతంగా భక్తి శ్రద్ధలతో నిర్వహించాలని సూచించారు.కాటేదాన్ పార్టీ కార్యాలయంలో బిజెపి రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇన్చార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి గణనాథునికి ప్రత్యేక పూజలు చేశారు. బుద్వేల్ బన్సీలాల్ నగర్ లో శ్రీనివాస సేవాసమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుని వద్ద అన్నప్రసాద కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

## వినాయక చవితి..భారత వరి పరిశోదన సంస్థలో ఐఐఆర్ఆర్ డైరెక్టర్ ఆర్.ఎం.సుందరం ప్రత్యేక పూజలు..



**రాజేంద్రనగర్,ఆగస్టు28(సూర్యరేఖ)** వినాయక చవితి వేడుకలను రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని భారత వరి పరిశోదన సంస్థలో ఘనంగా నిర్వహించారు.ఐఐఆర్ఆర్ లో ప్రాంగణంలో ప్రతిష్టించిన వినాయకునికి ఐఐఆర్ఆర్ డైరెక్టర్ ఆర్.ఎం.సుందరం,శాస్త్రవేత్తలతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ప్రజలకు సుఖశాంతులను అందించాలని,విఘ్నేశుడిని ఈ సందర్భంగా ఆర్.ఎం.సుందరం వేడుకున్నారు.ఈ పూజా కార్యక్రమంలో ఐఐఆర్ఆర్ శాస్త్రవేత్తలు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్-ఢిల్లీ మధ్య ముఖ్యమంత్రిని కాంగ్రెస్ అధిష్టానం ఫుట్‌బాల్‌లా తిప్పేస్తోంది

**హైదరాబాద్ :** ఢిల్లీ మధ్య ముఖ్యమంత్రిని ఫుట్‌బాల్‌లా తిప్పేస్తోందని బిజెపి తెలంగాణ రాష్ట్ర రాష్ట్ర ఉపాధ్యక్షులు డా. ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్ అన్నారు. గురువారం పార్టీ రాష్ట్ర కార్యాలయంలో మీడియా సమావేశం లో మాట్లాడుతూ ఇది కొత్త విషయం కాదు. గతంలో ఆంధ్రప్రదేశ్, ఇప్పుడు తెలంగాణ ? రెండింటిలోనూ ముఖ్యమం త్రులను ఫుట్‌బాల్‌లా ఆడుకోవడం తరచుగా చూసిన సంగతే.ప్రస్తుతం ఈ ముఖ్యమం త్రి కూడా అదే పరిస్థితికి లోనై హైదరాబాద్ ? ఢిల్లీ కి చక్కర్లు కొడుతూ, రాజకీయంగా నలిగిపోతున్నారు.ఇది కాంగ్రెస్‌లోని అంతర్గత విభజనకు, రేవంత్ రెడ్డి పరిస్థితికి నిదర్శనం. కాంగ్రెస్ అధిష్టానం రేవంత్ రెడ్డిని బీహార్ ఎన్నికల్లో ఉపయోగిం చుకోవాలని, తెలంగాణ నుంచి "బీహార్ ట్యాక్స్" వసూలు చేయాలని చూస్తోంది.ఆయనను ఒక పావులా తిప్పుతూ వ్యవహరిస్తున్నారు. ఒకవైపున ప్రకృతి వైపరీత్యం కారణంగా ఆస్తి, ప్రాణ నష్టాలు ఎదురవుతున్న సమయంలో కాంగ్రెస్ నేతలు మాత్రం ఓటు చోరీ గురించి కొత్తగా మాట్లాడుతున్నారు.

# ప్రజలకు ఏ చిన్న సమస్య వచ్చినా వెంటనే స్పందించాలి





**- రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి...**

**కొల్చారం,ఆగస్టు28(సూర్యరేఖ)** జిల్లాలో భారీ వర్షాలు వరదల సహాయక చర్యల్లో పాలన యంత్రాంగం తీరు అభినందనీయం యుద్ధ ప్రాతిపదికన నష్టపరిహారానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావును చరవాణి ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు.భారీ వర్షాలు వరదల పై జిల్లా యంత్రాంగం తరపున చేపట్టిన సహాయక చర్యలను జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ వివరించారు.పోలీస్ పెరేడ్ గ్రౌండ్లో గౌరవ వందన స్వీకరించిన ముఖ్యమంత్రి స్వాగతం తెలిపిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్,జిల్లా ఎస్పీ డివి.శ్రీనివాసరావు, మెదక్ జిల్లాలో గురువారం సాయంత్రం ఒక గంట పాటు సాగినన రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి పర్యటన సాయంత్రం 5.20 నిమిషాలకు మెదక్ పోలీస్ పెరేడ్ గ్రౌండ్లో ముఖ్యమంత్రి హెలికాప్టర్ ద్వారా చేరుకున్నారు.అధికారులతో సమీక్షించిన అనంతరం ఫ్లడ్ ఎఫెక్టెడ్ ఫోటో ఎగ్జిబిషన్ తిలకించి 6.20కు తిరుగు ప్రయాణమయ్యారు. భారీ వర్షాలు వరదల కారణంగా ప్రజలకు ఏ చిన్న సమస్య వచ్చినా తక్షణమే స్పందించాలని సహాయక చర్యలు ముమ్మరం చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు.తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురువారం సాయంత్రం మెదక్ జిల్లా ఎస్పీ కార్యాలయానికి చేరుకుని అధికారులతో జిల్లాలో భారీ వర్షాలు వరదలపై సమీక్షించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఆకస్మికంగా సంభవించేవే ప్రకృతి విపత్తులు అటువంటి విపత్తుల సంభవించినప్పుడు జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండి ఎటువంటి ఆస్తి నష్టం పంట నష్టం ప్రాణ నష్టం జరగకుండా చూడాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు.యుద్ధ ప్రాతిపదికన పంట నష్టం ఆస్తి నష్టం ప్రాణనష్టాన్ని అంచనాలకు అనుగుణంగా నష్టపరిహారానికి ప్రతిపాదన సిద్ధం చేయాలని చీఫ్ సెక్రటరీని ఆదేశించారు.మెదక్ జిల్లాలో భారీగా వర్షాలు వరదలు ముంచేత్తుతున్న కారణంగా వాగులు చెరువులు ఉధృతంగా ప్రవహిస్తున్నందున ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.డిజాస్టర్ మేనేజ్మెంట్ లో భాగంగా వరద నష్టాలను అంచనాలు వేస్తూ శాశ్వత ప్రాతిపదికన హైలెవెల్ బ్రిడ్జిలు కట్టడానికి చర్యలు తీసుకోవాలన్నారు. పంట నష్టాన్ని అంచనా వేసినప్పుడు ఫోటో క్యాప్చర్ వీడియో క్యాప్చర్ ద్వారా జిల్లాలో జరిగిన సమగ్ర వివరాలను భద్రపరచాలని సూచించారు. వర్షపాత నమోదు వివరాలను ఎప్పటికప్పుడు అంచనా వేస్తూ ప్రజలకు పలు జాగ్రత్తలు తీసుకునేలా అవగాహన కల్పించాలన్నారు. జిల్లాల యూరియా కొరత విషయంలో బఫర్ స్టాక్ డిస్ప్లే చేస్తూ ఉన్నామని రైతులు రాబోవు పంటలకు కూడా ఇప్పటి నుండే యూరియా కొనుగోలు చేయడం వల్ల కొరత ఏర్పడుతుందని నానో యూరియాపై రైతులకు అవగాహన పెంపొందించాలన్నారు.చివరగా ఫ్లడ్ ఎఫెక్టెడ్ ఫోటో ఎగ్జిబిషన్ ను సందర్శించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులుతో పాటు పౌరసరఫరాల శాఖ మాత్యులు ఉత్తంకుమార్ రెడ్డి, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్,మెదక్ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావ్,మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు మెదక్ ఎంపీ రఘునందన్ రావు,జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్,ఎస్పీ డి శ్రీనివాసరావు,అదనపు కలెక్టర్ నగేష్,వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే వినోద్ వెంకటస్వామి హనుమాన్ ఆలయంలో ప్రత్యేక దర్శనం



**బెల్లంపల్లి,ఆగస్టు28(సూర్య రేఖ)** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణం మమ్మద్ ఖాసీం బస్తీలో ఆగస్టు 28న ఎమ్మెల్యే వినోద్ వెంకటస్వామి 31వ వార్డు హనుమాన్ ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. హనుమాన్ ఆలయంలో గణేష్ భగవానుని దర్శించి ఆశీస్సులు తీసుకున్నారు.అనంతరం బస్తీలోని గణేష్ విగ్రహాలను దర్శించి భక్తులతో కలిశారు.ఈ సందర్భంగా 30,31వ వార్డుల నాయకులు,కార్యకర్తలు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు.వారి వెంట మత్తమరి సూరిబాబు మున్సిపల్ మాజీ చైర్మన్,కాంగ్రెస్ సీనియర్ నాయకుడు గెల్లీ రాజు లింగు యాదవ్,టీపీసీసీ ప్రచార కమిటీ జాయింట్ కన్వీనర్ నాతరి స్వామి,జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గెల్లీ జయరాం యాదవ్,పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు లెకాల శ్రీనివాస,కాంగ్రెస్ నాయకులు గెల్లీ రామకాంతు యాదవ్,కమల్ శారాడా,సోనీ,సీనియర్ నాయకుడు దావ రమేష్ తదితరులు పాల్గొన్నారు.బెల్లంపల్లి అభివృద్ధి కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తూ ప్రజల మనసులు గెలుచుకుంటున్న వినోద్ వెంకటస్వామి దర్శనానికి పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై ఉత్సాహాన్ని వ్యక్తం చేశారు.

## దేశ శాంతి కోసమే 50 రోజుల ఉపవాస దీక్షలు

**- కల్వరీ మినిస్ట్రీస్ ప్రముఖ పాస్టర్ ప్రవీణ్**

**- కల్వరి మినిస్ట్రీస్ లో అట్టహాసంగా ప్రారంభమైన ఉపవాస ప్రార్థనలు**




**బెల్లంపల్లి,ఆగస్టు28 (సూర్యరేఖ)** దేశ శాంతి కోసమే 50 రోజుల ఉపవాస దీక్షలు చేపడుతున్నట్లు బెల్లంపల్లి కల్వరి మినిస్ట్రీస్ పాస్టర్ ప్రవీణ్ స్పష్టం చేశారు. గురువారం బెల్లంపల్లి, సోమగూడెం రహదారి మధ్యలోని కల్వరి మినిస్ట్రీస్ చర్చ్ లో 13వ 50 రోజుల ఉపవాస ప్రార్థన పండుగలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. 13 వ 50 రోజుల ఉపవాస దీక్షలను పాస్టర్ ప్రవీణ్ తెల్లటి పావురాళ్లను శాంతిగా ఎగరవేసి ఉపవాస దీక్షలను ప్రారంభించారు. ప్రారంభం రోజే కల్వరి మినిస్ట్రీస్ బెల్లంపల్లి ప్రాంగణం అంతా వేల మంది భక్తులు,క్రైస్తవులు,ప్రజలతో నిండిపోయింది.ఈ సందర్భంగా పాస్టర్ ప్రవీణ్,సిస్టర్ షారోన్ మాట్లాడారు.గురువారం నుండి ప్రారంభించబడిన 50 దినాల ఉపవాస ప్రార్థనలలో లక్షలాదిగ తరలివచ్చి దేవుని దీవెనలు పొందవలసిందిగా యావత్ భారతదేశ,ఇతరదేశ ప్రజలకు పిలుపునిచ్చారు.భారతదేశ శాంతి కొరకు,ప్రజల ఐక్యత,శాంతి సమాధానాలతో ప్రత్యేక ప్రార్థనలు చేశారు.భారత దేశ శాంతి కోసం ప్రత్యేక ప్రార్థనలు చేసి భక్తులను ప్రజలందరినీ దీవించారు.ఈ కార్యక్ర మంలో వివిధ రాష్ట్రాల పాస్టర్లు,భక్తులు,కల్వరి నిర్వాహకులు, భారీగా క్రైస్తవులు పాల్గొన్నారు.

## మహిళా ఉద్యోగుల సౌకర్యార్థం శిశు సదనం, పార్కింగ్ షెడ్డును ప్రారంభించిన జిఎం







**మందమర్రి,ఆగస్టు28(సూర్యరేఖ)** సింగరేణి సంస్థలో మహిళా ఉద్యోగులు రోజు రోజుకు పెరుగుతున్న తరుణంలో వారి సౌకర్యార్థం జనరల్ మేనేజర్ కార్యాలయం ప్రాంగణంలో నూతనంగా ఏర్పాటు చేసిన శిశు సదనం(కేర్ టేకర్)ను,మహిళా ఉద్యోగుల కొరకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వాహనాల పార్కింగ్ షెడ్డును ఏరియా జిఎం జి. దేవేందర్ గురువారం ప్రారంభించారు.ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ...ఈ సదనము ఆరు ఏళ్లలోపు పిల్లలను కేర్ టేకర్ దగ్గర ఉండి చూసుకుంటారని, మంచి వాతావరణం,ఆట బొమ్మలు,బెడ్స్, విలాసవంతంగా రూమ్ లు ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. అలాగే మహిళా ఉద్యోగులు ద్విచక్ర వాహనాలు నిలుపుకోవడానికి షెడ్డును ఏర్పాటు చేయడం జరిగిందని,అట్టి వెహికిల్ స్టాండ్ ను కూడా గురువారం ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా మహిళా ఉద్యోగులు మాట్లాడుతూ...ఈ శిశు సదనము ఏర్పాటు చేయడం వల్ల మాకు ఎంతో ఆనందంగా ఉందని జిఎంకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సదనము ఏర్పాటు చేయడం వల్ల మాకు పని ఒత్తిడి చాలా వరకు తగ్గుతుందని మేము ఇంకా రెట్టింపు ఉత్సాహంతో పని చేయగలుగుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జిఎం విజయ ప్రసాద్, ఏఐటీయూసీ వైస్ ప్రెసిడెంట్ భీమనాధుని సుదర్శన్, సిఎంఓఏఐ ప్రెసిడెంట్ రమేష్, పర్సనల్ మేనేజర్ ఎస్. శ్యాంసుందర్ ఏరియా రక్షణ అధికారి భూశంకరయ్య,సివిల్ (ఎస్ఈ) రాము డిజిఎం (ఎఫ్ ఎ),ఆర్ విఎస్ఆర్ కె.ప్రసాద్ ఏరియా ఇంజనీర్ బాలాజీ భగవతి జ,ఐఈడి (ఎస్ఈ)కిరణ్ కుమార్, సివిల్, (ఎస్ఈ) శ్రీధర్, గుర్తింపు సంఘం నాయకులు, జిఎం కార్యాలయ అధికారులు, సివిల్ డిపార్ట్మెంట్ అధికారులు సూపర్వైజర్లు మహిళా ఉద్యోగులు, జిఎం కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పలు జిల్లాలో భారీ వర్షాల వరదలపై...




**- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏరియల్ సర్వే...**

**కామారెడ్డి,ఆగస్టు28(సూర్య రేఖ) :** పలు జిల్లాల్లో భారీ వర్షాలు,వరదలపై ఉదయం ఉన్నతస్థాయి సమీక్ష అనంతరం ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి హైదరాబాద్ నుంచి హెలికాప్టర్లో బయలుదేరి వరద ప్రభావిత ప్రాంతాల్లో ఏరియల్ సర్వే ద్వారా ఆయా ప్రాంతాలను పరిశీలించారు.వరద ప్రాంతాల పరిశీలన అనంతరం మెదక్ జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఉన్నతస్థాయి సమావేశంలో సహాయక చర్యలపై పలు ఆదేశాలు జారీ చేశారు.వరద నష్టంపై నివేదికలు తయారు చేయాలని ఆదేశించారు.నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి,ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ తో కలిసి హెలికాప్టర్లో తొలుత ఎల్లంపల్లి ప్రాజెక్టుకు చేరుకుని అక్కడ వరద పరిస్థితిని పరిశీలించారు.అధికారుల నుంచి వివరాలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం పోచారం ప్రాజెక్టు,పరివాహక ప్రాంతంతో పాటు హెలికాప్టర్ ద్వారా కామారెడ్డి జిల్లాలోని వరద ప్రాంతాలను పరిశీలించారు.వరద తీవ్రత దృష్ట్యా ఆ జిల్లాలో జరిగిన నష్టం,తీసుకుంటున్న చర్యలపై ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేసినప్పటికీ వాతావరణం అనుకూలించకపోవడంతో ముఖ్యమంత్రి ప్రయాణిస్తున్న హెలికాప్టర్ కామారెడ్డిలో ల్యాండ్ కాలేకపోయింది.దాంతో అక్కడి నుంచి నేరుగా మెదక్ జిల్లాలో వరద ప్రాంతాలను పరిశీలించారు.మెదక్ చేరుకున్న ముఖ్యమంత్రి జిల్లా ఎస్పీ కార్యాలయంలో లోక్‌సభ సభ్యుడు రఘునందన్ రావు,జిల్లా కలెక్టర్,ఎస్పీలతో పాటు ఉన్నతాధికారులతో సమావేశమయ్యారు.ఆయా ప్రాంతాల్లో పరిస్థితి తీవ్రతను,తీసుకున్న చర్యలను అడిగి తెలుసుకున్నారు.సహాయక చర్యలను మరింత ముమ్మరం చేయాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు.కామారెడ్డి జిల్లాలో వరదల కారణంగా దెబ్బతిన్న పలు ప్రాంతాలను పరిశీలించిన మంత్రి ధనసరి అనసూయ సీతక్క,ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ,జిల్లా కలెక్టరేట్‌లో కలెక్టర్,ఎస్పీలతో పాటు ఉన్నతాధికారులతో నిర్వహించిన సమావేశంలో పరిస్థితులను సమీక్షించారు.

# అంజనీ పుత్ర ఎస్టేట్ ఆధ్వర్యంలో మహా అన్నదానం

**అన్నదాతా సుఖీభవ అంటూ భక్తుల ఆశీర్వచనాలు..**



**మంచిర్యాల,ఆగస్టు28(సూర్యరేఖ)** వినాయక మహెూత్సవాల సందర్భంగా మంచిర్యాల అంజనీ పుత్ర ఎస్టేట్ ఆధ్వర్యంలో భక్తులకు,స్థానిక ప్రజలందరికీ రుచికరమైన భోజనం అందించే ఒక దాతృత్వ కార్యక్రమాన్ని చేపట్టారు.గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పట్టణంలోని అంజనీపుత్ర ఎస్టేట్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన మండపంలో బుధవారం స్వామి వారిని ప్రతిష్టించి,మొదటి రోజున భక్తులకు దర్శనమిచ్చిన వరసిద్ధి వినాయకుడికి ఉండ్రాళ్ళు సమర్పించి ఘనంగా స్వామి వారికి పూజలు నిర్వహించిన అనంతరం అంజనీ పుత్ర రియల్ ఎస్టేట్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో మండపం వద్ద సుమారు 2000 మంది భక్తులకు పైగా మహా అన్నదానం నిర్వహించారు.ప్రసాదం స్వీకరించిన భక్తులు అన్నదాతా సుఖీభవ అంటూ ఆశీర్వచనాలు అందించారు.ఈ సందర్భంగా అంజనీ పుత్ర సంస్థ చైర్మెన్ గుర్రాల శ్రీధర్,మేనేజింగ్ డైరెక్టర్ పిల్లి రవిలు మాట్లాడుతూ...అన్ని దానాల్లో అన్నదానం గొప్పదని,సామాజిక కార్యక్రమాలలో అంజనీ పుత్ర సంస్థ ఎల్లప్పుడూ ముందుంటుందన్నారు.గణేశ్ నవరాత్రి ఉత్సవాల్లో అంజనీ పుత్ర అన్నదాన కార్యక్రమాలకు ప్రత్యేక స్థానం ఏర్పడిందని దాదాపు వినాయక ప్రతిమ ప్రతిష్ఠించిన ప్రతిచోటా అన్నదానం తప్పనిసరయిందని,జనాభా సంఖ్యకు అనుగుణంగానే భారీ ఏర్పాట్లతో అన్నదాన కార్యక్రమం నిర్వహించామని తెలిపారు.ఈ కార్యక్రమంలో అంజనీ పుత్ర సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ లు సూరినేనీ కిషన్,కాసర్ల సదానందం, డైరెక్టర్ లు,సిబ్బంది,స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

**ఔరా అని పించేలా విందు భోజనాలు..**

నోరూరించే హల్వా,జిలేబీ,ఒకవైపు..చింతపండుతో చేసిన పులిహెూర మరోవైపు ఔరా అనిపించేలా వంకాయ మసాలా,వెజ్ బిర్యానీ,పాలకూర పప్పు, మిక్స్‌డ్ వెజిటేబుల్ కర్రీ సాంబార్ పెరుగు టమాట, దోసకాయ చట్నీలు,పాపడాలు ఇలా వంటల విషయంలో ఎక్కడ తగ్గకుండా అంజనీ పుత్ర సంస్థ వినాయక మండపం వద్ద అన్నదాన కార్యక్రమంలో పాటిస్తున్న మెనూ..అందుకు తగ్గట్టుగానే భారీగా ఏర్పాట్లు చేసారు.చిన్న చిన్న గల్లీల్లో 1500 నుంచి 2000 మందికి భోజనాలు వడ్డించేందుకు ఘనంగా ఏర్పాట్లు చేసి భక్తులకు భోజనం కడుపునిండా స్వయంగా వడ్డించారు. అంజనీ పుత్ర గణపతి మండపం వద్ద ఏర్పాటు అన్నదాన కార్యక్రమంలో చేస్తున్న వంటలు, ప్రజలకు కల్పిస్తున్న వసతులు, సదుపాయాల గురించి జిల్లా వ్యాప్తంగా చర్చించుకుంటున్నారు.

# ఇసుక కొరతను అధిగమించి ఇండ్ల నిర్మాణాలను పూర్తి చేయాలి






**జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్**

**నారాయణపేట,ఆగస్టు 28 (సూర్యరేఖ)** ఇసుక కొరతను అధిగమించి ఇంది రమ్మ ఇండ్ల నిర్మాణాలను త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు.వర్షాలు పడక ముందే ఇండ్ల నిర్మాణాలను ప్రారంభించాల్సి ఉండేదని,కానీ ఇప్పుడు వర్షాలు కురుస్తుండటంతో నిర్మాణాలకు ఆటంకంగా మారుతుందన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ నర్వ మండలంలోని రాంపూర్ గ్రామంలో ఇందిరమ్మఇంటి నిర్మాణాన్ని పరిశీలించారు. నిర్మాణం ఇంకా బేస్ మెంట్ దశలోనే ఉండటంచూసి వెంటనే మిగతా నిర్మాణ పనులను వేగంగా పూర్తి చేయాలని లబ్ధిదారురాలి కి సూచించారు.ఇసుక లేకవడంతో నిర్మాణ పనులు ముందుకు సాగడం లేదని గ్రామంలో మిగతా ఇండ్ల నిర్మాణాలకు ఇదే సమస్య ఉందని లబ్ధిదారులు కలెక్టర్ కు తెలపగా ఇసుక సమస్య ఎందుకు ఏర్పడిందని తహాసిల్దార్ మల్లారెడ్డిని కలెక్టర్ ప్రశ్నించారు.ప్రస్తుతం కురుస్తున్న వర్షాల కారణంగా మక్తల్,మాగనూరు ఇసుక రీచ్ ల నుంచి ఇసుకను తరలించడం వీలు కావడం లేదని, రాంపూర్ గ్రామానికే కాకుండా మండలం లో మిగతా గ్రామాలలో ఇదేపరిస్థితి ఉందని తహాసిల్దార్ తెలిపారు.ఇండ్లు మంజూరైన వెంటనే నిర్మాణ పనులు ప్రారంభించి ఉంటే ఇప్పుడు ఈ పరిస్థితి ఉండేది కాదని కలెక్టర్ ఒకింత అసహనం వ్యక్తం చేశారు. ప్రస్తుతం అందుబాటులో ఎక్కడైన ఇసుక ఉంటే నర్వ మండల కేంద్రంలో ఒకచోట డంప్ చేసి అవసరాన్ని బట్టి ఆయా గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు ఇసుకను సరఫరా చేయాలని ఆమె సూచించారు.మండలానికి మొత్తం ఎన్ని ఇండ్లు మంజూరు అయ్యాయని ప్రస్తుత పరిస్థితి ఏమిటని ఎంపీడీఓ శ్రీనివాస్ ను ప్రశ్నించగా మొత్తం 308 ఇండ్లు మంజూరు కాగా,వాటిలో 130 ఇండ్లు గ్రౌండింగ్ అయ్యాయని నిర్మాణాలలో మండలం మొత్తం 21 శాతం నమోదు ఉందని ఎంపీడీవో తెలిపారు. మండలంలో దాదాపు 70 ఇండ్ల నిర్మాణాలు ప్రారంభమే కాలేదని చెప్పడంతో అలాంటి వాటిని రద్దు చేయాలని కలెక్టర్ సూచించారు.పైలెట్ గ్రామమైన బెక్కరపల్లిలో ఇండ్ల నిర్మాణాలు చురుగ్గా కొనసాగుతున్నాయని ఎంపీడీ ఓ తెలపడంతో మిగతా గ్రామాలలో కూడా లబ్ధిదారులు తొందరగా ఇండ్లు నిర్మించు కునేలా వారిని ప్రోత్సహించాలని కలెక్టర్ తెలిపా రు. అనంతరం కలెక్టర్ గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమి కోన్నత పాఠశాల ఆవరణలో రూ.11 లక్షల వ్యయంతో కొనసాగుతున్న భవిత కేంద్ర నిర్మాణ పనులను పరిశీలించారు.ఆ పాఠశాల విద్యార్థులతో ముచ్చటించారు. యూనిఫామ్‌లు అందరికి వచ్చాయా ?మధ్యాహ్న భోజనం బాగుం టుందా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. కాగా పాఠశాల అప్ గ్రేడ్ అయినా కూడా పూర్తి స్థాయిలో ఉపాధ్యాయుల భర్తీ లేదని,62 మంది విద్యార్థుల సంఖ్యకు కేవలం ముగ్గరే ఉపాధ్యాయు లం ఉన్నామని,అందులో ఒక ఉపాధ్యాయిని మెటర్నటీ సెలవులో ఉందని పాఠశాల ఉపాధ్యా యుడు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా స్పందించిన ఆమె డిఇఓ తోచర్చించి తగు నిర్ణయం తీసుకుంటామని చెప్పారు.ఆ తర్వాత పాఠశాల ఆవరణలోనే ఉన్న అంగన్ వాడీ కేంద్రానికి వెళ్లిన కలెక్టర్ కేంద్రంలో చిన్నారులు గర్భిణీలు, బాలిం తల వివరాలను తెలుసుకున్నారు. వంటగదిని చూశారు.అంగన్ వాడీ కేంద్రంలో చిన్నారులకు కుర్చీలు లేకపోవడం చూసి టీచర్ ను అడిగారు. భవనం చాలా చిన్నగా ఉందని కుర్చీలు రాలేదని గ్రామ జనాభా,చిన్నారుల సంఖ్య కు అనుగుణంగా గ్రామానికి అదనంగా మరో అంగన్ వాడీ కేంద్రాన్ని మంజూరు చేయాలని ఆ టీచర్ కలెక్టర్ ను కోరారు.కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. కేంద్రంలో ఉన్న చిన్నారుల అభ్యాసన సామర్థ్యాన్ని కలెక్టర్ పరిశీలించి అభినందించారు.ఈ కార్యక్రమంలో తహాసిల్దార్ మల్లారెడ్డి,ఎంపీడీవో శ్రీనివాస్,హౌసింగ్ ఏఈ పంచాయతీ కార్యదర్శి, గ్రామ పెద్దలు పాల్గొ న్నారు.

## గణపయ్య మా మొక్కులు తీర్చయ్య



**కొల్చారం,ఆగస్టు28(సూర్యరేఖ)** విఘ్నేశ్వరుని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని వేడుకున్నట్లు దొడ్లే శ్రేయ,శ్రీకాంత్ దంపతులు కోరుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా తుక్కాపూర్ హనుమాన్ టెంపుల్ శివగణేష్ యూత్ ఆధ్వర్యంలో దొడ్లే శ్రేయ శ్రీకాంత్ దంపతులు వినాయకుడికి ప్రతేక పూజలు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పూజారి మహేష్,యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మణికొండ మున్సిపాలిటీ పరిధిలో వర్షాలతో పాడైన రోడ్లు..

**పరిష్కరించాలని డిమాండ్ చేసిన మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ నాయకులు సీతారాం ధూళిపాళ**





**మణికొండ,ఆగస్టు28(సూర్యరేఖ)** మణికొండ మున్సిపాలిటీ పరిధిలో ఇటీవల కురిసిన వర్షాలతో రోడ్లన్నీ పూర్తిగా ధ్వంసమయ్యాయని మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ నాయకులు సీతారాం ధూళిపాళ అన్నారు. గురువారం మున్సిపాలిటీ పరిధిలో గత కొన్ని రోజులుగా వర్షాలు కురుస్తున్న కారణంగా రోడ్ల పరిస్థితి దారుణంగా మారిందని తెలుసుకొని ఆయన పార్టీ నాయకులతో కలిసి పరిశీలించారు.ప్రధానంగా ట్రైల్స్ గేటెడ్ కమ్యూనిటీ పక్కగా లైటె అండ్ లైట్ వరకు ఉన్న భాగ్యలక్ష్మి కాలనీ రోడ్డు చాలా చోట్ల గతుకులమయంగా మారడం,ముఖ్యంగా ఈ మధ్యకాలంలో వేసిన నాసిరకం డ్రైనేజీ కవర్లు కుంగి వాహనదారులకు ఇబ్బందిగా మారిందన్నారు.ఈ రోడ్లో రెండు పక్కల నుంచి వర్షపు నీరు వచ్చి రోడ్డు మధ్య ప్రాంతంలో నిలుచుట కారణంగా స్థానికులకు తీవ్ర ఇబ్బంది కలుగుతుందన్నారు.వర్షపు నీరు పోవుటకు సరైన డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేయమని పలుమార్లు స్థానికులు కోరినప్పటికీ మున్సిపాలిటీ అధికారులు నిమ్మకునీరెత్తినట్టు ఉండడం పరిపాటిగా మారిందని,పంచవటి కాలనీ మెయిన్ రోడ్డు కూడా గతుకులమయంగా మారిందన్నారు.లాంకో హిల్స్ 132 కేవీ సబ్ స్టేషన్ దగ్గర నుంచి లక్ష్మీ నగర్ లో నూతనంగా నిర్మించిన రోడ్డు వరకు రోడ్డు మొత్తం అధ్వానంగా తయారైందన్నారు.పరిణామంగా పాదచారులకు వాహనదారులకు ఈ రోడ్డులో ప్రయాణం నరకం చూపిస్తుందన్నారు.ఈ రోడ్ లో భారీ వాహనాలు తిరుగుతున్న కారణంగా వాహనదారులు తీవ్ర ఇక్కట్లు ఎదుర్కొంటున్నారన్నారు.కావున మున్సిపాలి టీ వారు తక్షణమే స్పందించి రోడ్ల మరమ్మత్తులు చేపట్టాలని పార్టీ తరపున డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు గుట్టమీద నరేందర్,యాలాల కిరణ్,షేక్ అరీఫ్ మొహమ్మద్ సుమన్ ప్రవీణ్ బాబురావు,దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

## గుర్తింపు సంఘంతో 9 వ నిర్మాణాత్మక సమీక్షా సమావేశం

**ఉద్యోగుల సంక్షేమమే ప్రాధాన్యం**
**జిఎం జి.దేవేందర్**



**మందమర్రి,ఆగస్టు28(సూర్యరేఖ)**సింగరేణి సంస్థ ఉత్పత్తి, ఉత్పాదకత లోనే కాకుండా ఉద్యోగుల సంక్షేమానికి కూడా ఎక్కువ ప్రాదాన్యతను ఇస్తుందని ఏరియా జనరల్ మేనేజర్ జి దేవేందర్ అన్నారు.ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలోనీ కాన్ఫరెన్స్ హాల్ లో గురువారం ఏరియా జిఎం జి దేవేందర్ అధ్యక్షతన గుర్తింపు సంఘం (ఏఐటియుసి) యూనియన్ నాయకులతో 6 మెన్ కమిటీ సభ్యులతో 9వ ట్రక్చర్ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో గడిచిన ట్రక్చర్ సమావేశం లో జరిగిన పనుల పురోగతిపై చర్చించారు.అనంతరం జిఎం జి దేవేందర్ మాట్లాడుతూ..సంస్థ అభివృద్ధిలో ఉత్పత్తి ఉత్పాదకతలో కార్మిక సంఘాల పాత్ర చాలా కీలకమైనదని,గుర్తింపు సంఘం నాయకులు ప్రస్తావించిన సమస్యలను వెంటనే పరిష్కరించి కార్మికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఇప్పటివరకు ఏ విధముగా ఉత్పత్తి లక్ష్య సాధనలో సహకరించారో ఇక ముందు కూడా అలాగే సహకరించాలని వారిని కోరారు.కార్మిక సంఘం నాయకులు కార్మికుల సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కారానికి తగిన కృషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ రామకృష్ణాపూర్ బ్రాంచ్ సెక్రటరీ అక్బర్ అలీ,పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్,కేకే గ్రూప్ ఏజెంట్ రాంబాబు,ఏరియా స్టోర్స్ డీజీఎం ఈ అండ్ ఎం సురేష్, ఇన్చార్జి ఏరియా ఇంజనీర్ బాలాజీ భగవతి జ,ఐ.ఈ.డి,ఎస్.ఈ కిరణ్ కుమార్,సివిల్ ఎస్.ఇ రాము,డి.వై.పి.ఎం సందీప్,బెల్లంపల్లి బ్రాంచ్ సెక్రటరీ దాగం మల్లేష్,ఏఐటీయూసీ ఏరియా వైస్ ప్రెసిడెంట్ భీమనాథు ని సుదర్శన్,సీనియర్ అధికారులు,ఏఐటీయూసీ యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కామారెడ్డి జిల్లాలో వరద పరిస్థితిపై జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్కటెలికాన్ఫరెన్స్



**కామారెడ్డి,ఆగస్టు28(సూర్యరేఖ)**కామారెడ్డి జిల్లాలో వరద పరిస్థితులపై జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సమావేశంలో ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కర్,కలెక్టర్, ఎస్పీలతో పాటు అన్ని విభాగాల జిల్లా అధికారులు పాల్గొన్నారు. అధికారులు జిల్లాలోని వర్షాల తీవ్రత, వరద ఉధృతి నష్టపరిస్థితులపై మంత్రికి వివరాలు అందించారు.వర్షం తగ్గుముఖం పట్టినప్పటికీ, ఎలాంటి అప్రమత్తత లోపం జరగకుండా చూడాలని మంత్రి సీతక్క స్పష్టం చేశారు.వర్షం పూర్తిగా ఆగే వరకు సహాయక చర్యలు నిరంతరం కొనసాగించాలని ఆదేశాలు జారీ చేశారు.

**మంత్రి సీతక్క ఆదేశాలు:**

ప్రభావిత ప్రాంతాల్లో అధికారులు ప్రత్యక్ష పర్యటనలు నిర్వహించాలి,లోతట్టు ప్రాంతాల ఇళ్లను పరిశీలించి, నీరు చేరిన ఇళ్లలోని ప్రజలను వెంటనే పునరావాస కేంద్రాలకు తరలించాలి,నీటి ముంపు ఉన్న ఇళ్ల నుంచి నీరు బయటికి పంపే చర్యలు చేపట్టాలి.విద్యుత్,వ్యవసాయ,మంచినీటి సరఫరా, పంచాయతీరాజ్ శాఖలు తక్షణం నష్టాన్ని అంచనా వేసి నివేదిక ఇవ్వాలని సూచించారు.అధికారులు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండి ప్రజలకు మనోధైర్యం కల్పించాలని గ్రామాల్లో శానిటేషన్ పనులను వేగవంతం చేసి వ్యాధులు వ్యాప్తి చెందకుండా జాగ్రత్తలు తీసుకోవాలని వెల్లడించారు. వాగులు చెరువుల వద్దకు ప్రజలు వెళ్లకుండా నియంత్రణ చర్యలు చేపట్టాలి.ముంపు ప్రభావిత ప్రాంతాల్లో ముందస్తు హెచ్చరికలు జారీ చేసి ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు. ఎక్కడా ప్రాణ నష్టం జరగకుండా అత్యంత జాగ్రత్తలు పాటించాలని ఆదేశించారు.వాతావరణం అనుకూలించగానే స్వయంగా జిల్లాలో పర్యటించి పరిస్థితులను సమీక్షిస్తానని మంత్రి సీతక్క తెలిపారు.

# గౌతమ్ మోడల్ హైస్కూల్ లో గణనాధునికి ఉపాధ్యాయుల వందనాలు





**నారాయణపేట,ఆగస్టు28(సూర్యరేఖ)** మరికల్ మండలం,వెంకటాపూర్ గ్రామానికి సంబంధించిన గౌతమ్ మోడల్ హైస్కూల్లో వినాయక చవితి సందర్భంగా కొలువు దీరిన గణనాధుడికి పాఠశాల ఉపాద్యాయులు,పాఠశాల విద్యార్థుల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా పూజాకార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇందులో గౌతమ్ మోడల్ స్కూల్ కర స్పాండెంట్ రాజేందర్ రెడ్డి పూజకా ర్యక్రమం నిర్వహించడం జరిగింది. ముఖ్యఅతిథులుగా హాజరైన భారతి స్కూల్ కరస్పాండెంట్ లక్ష్మీకాంత్ రెడ్డి.తపోవన్ స్కూల్ కరస్పాండెంట్ నిరంజన్ రెడ్డి.మరికల్ శ్రీవాణి స్కూల్ కరస్పాండెంట్ వెంకటేశ్వరశర్మ. ప్రిన్సిపల్ రాధిక ఉపాధ్యాయ బృందం.గౌతమ్ మోడల్ హైస్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.

# నర్వ జెడ్పీ పాఠశాలను తనిఖీ చేసిన కలెక్టర్





**నారాయణపేట,ఆగస్టు28(సూర్యరేఖ)**

నారాయణపేట జిల్లా,నర్వమండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను గురువారం జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పదో తరగతి గదిలోకి వెళ్ళి విద్యార్థులతో మాట్లాడారు.మధ్యాహ్న భోజనం ఎలా ఉందని అడిగి తెలుసుకున్నారు.ఒకరిద్దరు విద్యార్థులు అన్నం సరిగ్గా ఉండటం లేదని కలెక్టర్ కు తెలపగా వెంటనే బియ్యం మార్చి వేరేబియ్యంతో అన్నం చేయించాలని ఆదేశించారు.భోజనానికి ముందు అందరూ చేతులు శుభ్రం చేసుకోవాలని సూచించారు. వర్షాకాల సీజన్ కావడంతో అంటువ్యాధులు జ్వరాలువచ్చే అవకాశం ఉందని,వ్యక్తిగతపరిశుభ్రత పాటించాలన్నారు.ఎఫ్ఏ -1పరీక్ష ఎలా రాశారని,ఏసబ్జెక్ట్ హార్డ్ గా ఉందని విద్యార్థులను అడిగారు.ఎక్కువ శాతం విద్యార్థులు హిందీ సబ్జెక్ట్ హార్డ్ గా ఉందని తెలపడంతో స్పందించిన కలెక్టర్ ఇప్పటి నుంచి హిందీ క్లాస్ లో మెరుగైన బోధనజరి గేలా చర్యలు తీసుకోవాలని ఇన్చార్జీ హెచ్ఎంను ఆదేశించారు.గతేడాది పదో తరగతి ఫలితాల గురించి ఆరా తీశారు.ఈ సారి పదో తరగతి పరీక్షల కోసం అందరూ కష్టపడి చదవాలని, పండగలు ఉన్నాయని ఎక్కువ రోజులు పాఠశాలకు సెలవు పెట్టవద్దని కలెక్టర్ విద్యార్థులకు సూచించారు. వినాయక చవితి సందర్భంగా 10 మంది విద్యార్థులు పాఠశాలకు అనుపస్థితి అయ్యారని తెలుసుకున్న కలెక్టర్ ఆయా విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడి వారు పాఠశాలకు వచ్చేలా చూడాలని ఉ పాధ్యాయులకు సూచించారు.పండగల కోసం ఎక్కువ రోజులుసెలవు పెడితే సిలబస్ లాస్ అవుతారని రోజూ పాఠశాలకు రావాలని విద్యార్థు లకు సూచించారు.వచ్చే నెల నుంచి పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తారని,ఆ తరగతులకు అందరూ తప్పక హాజరు కావాలన్నారు.గతేడాది సాధించిన వందశాతం ఫలితాలను ఈ సారీ సాధించాలన్నారు.తర్వాత పాఠశాల పక్కన మధ్యాహ్న భోజన వంట గదిని, సిద్ధం చేస్తున్న వంటను చూశారు.మెనూ ప్రకారం మధ్యాహ్నభోజనం ఉండాలని ఏజెన్సీ నిర్వాహకులను ఆదేశించారు.కట్టెలతో వంట చేయడం చూసిన కలెక్టర్ గ్యాస్ సిలిండర్ ను ఎందుకు వినియోగించడం లేదని ప్రశ్నించారు. సిలిండర్ కంటే కట్టెలతో వంట చేస్తేనే తమకు గిట్టు బాటు అవుతుందని ఏజెన్సీ నిర్వాహకులు తెలిపారు.అనంతరం కలెక్టర్ డైనింగ్ హాల్,పాఠశాల ఆవరణను చూసి పరిశుభ్రంగా ఉంచు కోవాలని తెలిపారు.పాఠశాల ఆవరణలోని కిచెన్ గార్డెన్ కు వెళ్ళి అక్కడ పండిస్తున్న కూరగాయలు మెడికల్ ప్లాని టేషన్ ను పరిశీలించారు.కిచెన్ గార్డెన్ బాగుందని,కానీ నర్సరీ మాదిరిగా ఉంచుకోవాలని, గడ్డిని తొలగించాలని పంచాయతీ కార్యదర్శికి సూచించారు.మెడికల్ ప్లాని టేషన్ కు సంబంధించి ఆయా మొక్కల శాస్త్రీయ నామాలు- వాటిఉపయో గాలను తెలిపే బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. ఆర్వో ప్లాంట్ విని నేను యోగంలోనే ఉంది కదా అని అడిగారు.ఇదివరకు తాను పాఠశాలను విజిట్ చేసిన సమయంలో ఆర్వో ప్లాంట్ వద్ద అపరిశుభ్రత నెల కొందని ఇప్పుడు శుభ్రంగా ఉందని,పాఠశాలలో ఏర్పాటు చేసిన సరస్వతి మాత విగ్రహం చాలా బాగుందని కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు.పాఠ శాలకు పూర్వ విద్యార్థులు,దాతలు ఆర్వో ప్లాంట్, సీసీ కెమెరాలు,మైకులు అందజేశారని,పాఠశాల నిధులతో మిగతా అభివృద్ధి పనులుచేయడం జరిగిందని ఇన్ చార్జీ హెచ్ ఎం కలెక్టర్ కు వివరించారు.చివరగా పాఠశాల విద్యార్థుల సంఖ్య, హాజరు,ఎఫ్1 ఫలితాలు,ఎల్ ఐ పి,సీ గ్రేడ్ విద్యార్థుల వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.ఈ సారి పదో తరగతి ఫలితాల్లో నర్వ జెడ్పీ పాఠశాల అగ్రస్థానంలో ఉండాలని ఆమె ఆదేశించారు.ఈ కార్యక్రమంలో నర్వ తహసిల్దార్ మల్లారెడ్డి,ఎంపీడీఓ శ్రీనివాస్ పంచాయతీ కార్యదర్శి,తదితరులు పాల్గొన్నారు.

## భక్తితో శాస్త్రోక్తంగా శివశంకర్ పూజారి గణనాధునికి పూజలు..



**నాంపల్లి,హైద్రాబాద్,ఆగస్టు28 (సూర్యరేఖ)**కార్వాన్ జాఫర్ గూడలో ఏర్పాటు చేసిన భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి రాజమాత అహల్యాబాయి హెూల్కర్ గణేష్ మండపంలో భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యాలయ సహ కార్యదర్శి ప్రభు పూజారి తనయుడు శివశంకర్ పూజారి తన సహచర చిన్నారులతో భక్తి భావముతో గణనాథుని పూజలు ఘనంగా నిర్వహించారు.అఖిలేష్,అవినాష్ పంతుళ్లు శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి,స్వామి దర్శనానికి భారీగా వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు.

## నాన్ ఫార్మర్ కోటాలో మిగిలిపోయిన సీట్లకి ఈనెల 29వ తేదీ స్పాట్ కౌన్సిలింగ్..

**వ్యవసాయ విశ్వవిద్యాలయం (పిజెటిఎయు)రిజిస్ట్రార్ డాక్టర్ జి.ఇ.సి.హెచ్. విద్యాసాగర్**



**రాజేంద్రనగర్,ఆగస్టు28 (సూర్యరేఖ)** తెలంగాణ ఈ ఏపీసెట్ -2025 కన్వీనర్ కోటాలో ఎంపీసీ స్ట్రీమ్ లోని బీటెక్ (అగ్రికల్చరల్ ఇంజనీరింగ్), బీటెక్ (ఫుడ్ టెక్నాలజీ)కోర్సుల్లో నాన్ ఫార్మర్ కోటాలో మిగిలిపోయిన సీట్లకి ఈనెల 29వ తేదీ (శుక్రవారం)ఉదయం 10 గంటలకు స్పాట్ కౌన్సిలింగ్ ను నిర్వహించనున్నట్లు ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం (పిజెటిఎయు)రిజిస్ట్రార్ డాక్టర్ జి.ఇ.సి.హెచ్.విద్యాసాగర్ ప్రకటించారు.రాజేంద్రనగర్ లోని పిజెటిఎయు పరీక్షల నియంత్రణ విభాగంలో ఈ కౌన్సిలింగ్ జరుగుతుందని పేర్కొన్నారు.ఈ స్పాట్ కౌన్సిలింగ్ కు సంబంధించిన పూర్తి వివరాల కోసం అభ్యర్థులు విశ్వవిద్యాలయ వెబ్ సైట్ని సందర్శించవచ్చని రిజిస్ట్రార్ డాక్టర్ జి.ఇ.సి.హెచ్.విద్యాసాగర్ సూచించారు.

## భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ సమితి చిల్కానగర్ శాఖ కార్యాలయం ప్రారంభం..



**ఉప్పల్,ఆగస్టు28(సూర్యరేఖ)**భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి చిలుకానగర్ శాఖ కార్యాలయం చిలుకనగర్ డివిజన్ లోని మల్లికార్జుననగర్ లో ప్రారంభోత్సవం జరిగింది. అనంతరం వినాయక పూజ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.చిలుకానగర్ శాఖ ఆధ్వర్యంలో గణేష్ చవితి పండుగ సందర్భంగా మట్టి వినాయకులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో చిలుకానగర్ భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి కన్వీనర్ సంఘీ స్వామి యాదవ్,కోకన్వీనర్లు తెలంగాణ సంపత్,ముత్యాల కృష్ణారెడ్డి మొత్కపల్లి రాజేష్,దాసరి యాదగిరి, సీనియర్ నాయకులు మాజీ కౌన్సిలర్ శ్రీనివాస్ శర్మ, మాజీ ఉప్పల్ అసెంబ్లీ కో కన్వీనర్ దేవసాని బాలచందర్,మాజీ కన్వీనర్ రామ్ రాజ్ యాదవ్, చిలుకానగర్ గ్రామ పెద్దలు జగదీష్ జోషి,అంబటి జగదీష్ ముదిరాజ్,పాల్వంచ విఠల్,పుప్పాల వేంకటేశ్వర్లు,ముక్కల రామకృష్ణ,పలుగుల యాదగిరి,అజయ్ గుప్తా తిరుపతి సత్యనారాయణ యాదవ్,జెల్లి మోహన్,కొంపల్లి రవి,విద్యాసాగర్, చంద్రయ్య,గోనె శ్రీకాంత్,ఉమేష్ సింగ్,దత్తసాయి, కొండల్ రావు,అలే నరేందర్,శీవ కోఠి,అనీల్,లక్ష్మణ్, రాంచందర్,అశోక్ చారి,తదితరులు పాల్గొన్నారు.

## మండపాలలో కొలువుదీరిన గణనాథులు..



**నిజాంపేట,ఆగస్టు28(సూర్యరేఖ)** మండల వ్యాప్తంగా బుధవారం వినాయక చవితి పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు.ఈ మేరకు నిజాంపేట మండల కేంద్రంలో గ్రామ యువకులు గణపతులను భజన సంకీర్తనలు డప్పు చప్పుల మధ్య ఊరేగింపుగా తీసుకువచ్చి మండపాలలో విగ్రహాలను ఏర్పాటు చేసుకొని ధూప దీప నైవేద్యాలతో పూజలు అందించారు. ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం భారీ వర్షాలకు రావడం సంతోషంగా ఉందని ఆ విగ్నేశ్వరుని కృపతో మండల ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో వివిధ వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# జైభీమ్ నవయువక సంఘం అధ్యక్షులుగా అడ్డాకుల లక్ష్మీనారాయణ ఘన విజయం





**నాంపల్లి,హైద్రాబాద్,ఆగస్టు 28 (సూర్యరేఖ)** మంగళ్ హాట్ ఈస్ట్ ఘోడే కి ఖబర్ 2 బీ.హెఫ్.కే ఇళ్ళ కాలనీలోని జైభీమ్ నవయువక సంఘం బస్తీ ఎన్నికలు ఘనంగా నిర్వహించారు.బస్తీ ఎన్నికలలో అధ్యక్షులుగా పోటీ చేసిన అడ్డాకుల లక్ష్మీనారాయణ మాదిగ 282 ఓట్లతో ఘన విజయం సాధించారు.ప్రధాన కార్యదర్శిగా అడ్డా కుల రాజ్ కుమార్ 252 ఓట్లతో గెలుపొందగా ఉపాధ్యక్షులుగా వడ్డెమాన్ బాబురావు 179 ఓట్లతో గెలిచారు.కార్యదర్శిగా కేశపాగ మల్లేష్ 322 ఓట్లతో గెలిచారు. కోషాధికారిగా సందె పాగ పరమేశ్వర్ (బబ్లు)257 ఓట్లతో గెలుపుతో విజయం సాధించారు.జైభీమ్ నవయువక సంఘం సభ్యులు,బస్తీవాసులు నూతన విజయం సాధించిన పాలకవర్గమును శాలువాలు కప్పి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అడ్డాకుల లక్ష్మీనారాయణ మాదిగ మాట్లాడుతూ... పాలకవర్గం సమిష్టి నిర్ణయాయంతో కులస్థులకు ఏ సమస్య ఎదురైనా పరిష్కరించేందుకే ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని కులస్థులకు సంక్షేమానికి కృషి చేస్తానని అన్నారు. అర్హులకు ప్రభుత్వం నుండి లభించే సంక్షేమ పథకాల లబ్ధిచేకూరే విధంగా సహాయ సహకారాలు అందిస్తానన్నారు.

# ఐక్యతకు మారుపేరు శ్రీనగర్ కాలనీ





**నూతన వినాయక మండపాన్ని ప్రారంభించిన కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్..**

**ఉప్పల్,ఆగస్టు 28 (సూర్యరేఖ)** చిలుకానగర్ డివిజన్లోని శ్రీనగర్ కాలనీలో అసోసియేషన్ సభ్యుల సొంత నిధులతో నిర్మించుకున్న నూతన వినాయక షెడ్,మండపాన్ని జిహెచ్ఎంసి స్టాండింగ్ కౌన్సిల్ మాజీ సభ్యులు, కార్పొరేటర్ బండాల గీతాప్రవీణ్ ముదిరాజ్ వినాయక చవితి పండగ పర్వదినాన కాలనీ అధ్యక్షులు,కాలనీ సభ్యులతో కలిసి లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ వినాయక చవితి పండగ పర్వదినాన నూతన వినాయక మండపం,షెడ్ ని ప్రారంభించడం ఎంతో సంతోషంగా ఉందని,కాలనీ అసోసియేషన్ సభ్యుల ఐక్యతకు మారుపేరుగా నిలిచిన శ్రీనగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులను అభినందిస్తూ సొంత నిధులతో షెడ్డు ఏర్పాటుకు సహకరించిన సభ్యులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.బ్యాలెన్స్ వర్క్ ప్రహరీ గోడ ఎత్తు పెంచడం,గేట్,సిమెంట్ ఫ్లోరింగ్,ఎలక్ట్రికల్ పోల్ అండ్ లైట్ ని ఏర్పాటు చేస్తానని అసోసియేషన్ సభ్యులకు హామీ ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో శ్రీనగర్ కాలనీ అధ్యక్షులు కొండయ్య,మురళీధర్ రెడ్డి శ్రీనివాస్,వేణుగోపాల్ రెడ్డి,యువసాయి,ప్రభాకర్ రెడ్డి, దినేష్,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాలకు పౌల్ట్రీ ఫామ్ లో 10 వేల కోళ్ల మృతి







**ప్రభుత్వం ఆదుకోవాలని బాధితుడి వేడుకోలు**

**నిజాంపేట,ఆగస్టు28(సూర్యరేఖ)** మండల పరిధిలోని నందిగామ గ్రామంలో భారీ వర్షాలకు గ్రామానికి చెందిన రైతు లద్దబాబు పౌల్ట్రీ ఫామ్ లోకి వరదనీరు వచ్చి చేరడంతో సుమారు పదివేల కోళ్లు మృతి చెందడంతో రైతు బోరున విలపించాడు.ఈ అకాల భారీ వర్షానికి సుమారు 15 లక్షల వరకు ఆస్తి నష్టం వాటిల్లిందని ప్రభుత్వం స్పందించి రైతు కుటుంబాన్ని ఆదుకోవాలని బాధితుడు కోరాడు.

## శ్రీనివాస జనరిక్ మెడికల్ షాప్ ను ప్రారంభించిన మేడ్చల్,మల్కాజిగిరి జిల్లా యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు కంది శ్రవణ్ కుమార్ రెడ్డి



**ఉప్పల్,ఆగస్టు28 (సూర్యరేఖ)** రామంతపూర్ శ్రీనగర్ కాలనీలో శ్రీనివాస జనరిక్ మెడికల్ షాప్ ను మేడ్చల్– మల్కాజ్గిరి జిల్లా యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు కంది శ్రవణ్ కుమార్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా యజమాని శ్రీనివాస్ చారిని అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కంది శ్రవణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ...యువత ప్రభుత్వ ఉద్యోగాలకై ఎదురు చూడకుండా స్వయం ఉపాధి పథకాలపై మొగ్గు చూపాలని ఈ సందర్భంగా సూచించారు. మందులను సరసమైన ధరలకు అందించి వినియోగదారుల మన్ననలను పొందాలని సూచించారు.ఈ కార్యక్రమం లో డివిజన్ యూత్ కాంగ్రెస్ నాయకులు నయీం,చింతల బాబు, హబ్సిగూడ డివిజన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వాసు నాయక్ హబ్సిగూడ డివిజన్ సెక్రటరీ షేక్ షబీర్,ధర్మరాజు,శ్రీనివాస్ చారి కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## నాచారం డివిజన్ ప్రజలను విఘ్నేశ్వరుడు చల్లగా చూడాలి..

**కార్పొరేటర్ శాంతి సాయిజన్ శేఖర్**



**ఉప్పల్,ఆగస్టు28 (సూర్యరేఖ)** నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ వారి నివాసంలో బుధవారం మట్టి వినాయకుని ప్రతిష్టించి పూజలు నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా డివిజన్ ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని ఆవిఘ్నేశ్వరుని కోరినట్లు కార్పొరేటర్ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సాయిజన్ శేఖర్ కుమారుడు సాయిదేవ్, కూతురు సాహితి పాల్గొన్నారు.

## రామాయంపేటలో వరద ప్రభావిత ప్రాంతాలలో పర్యటించిన మెదక్ ఎంపీ మాధవిని రఘునందన్ రావు..



**రామాయంపేట,ఆగస్టు28(సూర్యరేఖ)** రామాయంపేట పట్టణంలోని వరద ప్రభావిత ప్రాంతాలను మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవిని రఘునందన్‌రావు సందర్శించారు.అకస్మాత్తుగా కురిసిన వర్షాల కారణం గా పలు కాలనీలు జలమయం కావడంతో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బం దులను స్థానిక ప్రజలను అడిగి తెలుసుకున్నారు.అధికారులను కూడా వివరాలు అడిగి తక్షణం సహాయక చర్యలు చేపట్టాలని సూచించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...అకాల వర్షాల సమయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని,ప్రభుత్వం తరపున సహాయం అందించడానికి తాను కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. పట్టణంలో నీటి పారుదల సమస్యలు శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకునే దిశగా కృషి చేస్తానని తెలిపారు.అనంతరం ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు ఎస్సీ మహిళా డిగ్రీ కళాశాల చుట్టూ వరదనీరు ఉధృతంగా చేరి విద్యార్థులు హాస్టల్లో చిక్కుకున్న విషయాన్ని తెలుసుకున్న మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు గురువారం రోజు డిగ్రీ కళాశాలను సందర్శించే విద్యార్థుల పరిస్థితులు బాగోవుల గురించి అడిగి తెలుసుకున్నారు.హాస్టల్లో నూతనంగా బోరు మోటర్ బిగించేందుకు ఎంపీ కోట కింద మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు.హాస్టల్ విద్యార్థులను రెవెన్యూ అధికారులు పోలీసులు పట్టణ యువకులు సహాయ చర్యలలో పాల్గొని వారిని రక్షించినందుకు అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమం లో పట్టణ అధ్యక్షులు శిలం అవినాష్ రెడ్డి,జిల్లా అధ్యక్షులు బాలరాజ్ మల్లేష్ గౌడ్, మాజీ అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్,రాగి రాములు,జిల్లా ప్రధాన కార్యదర్శి చిన్నమైన శ్రీనివాస్,ఓబీసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చింతల శేఖర్,జిల్లా నాయకులు వెలుముల సిద్ధరాములు,శంకర్ గౌడ్,బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు గుర్రం ప్రశాంత్ గౌడ్,పట్టణ ఉపాధ్యక్షులు జొన్నల భరత్, భాసం అనిల్,కడెం సిద్ధార్థ,లావణ్య,కటిక కార్తీక్,తదితరులు పాల్గొన్నారు.

# వరద బాధిత కుటుంబాలకు అండగా ఉంటాం

## భారీ వర్షాలకు పంట నష్టపోయిన వారికి ఇండ్లు కూలిపోయిన బాధితులకు నష్టపరిహారం అందిస్తాం..

### నందిగామలో ఎన్ హెచ్ 765 డిజి రోడ్డు బ్రిడ్జిని సందర్శించిన

### వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ







**నిజాంపేట,ఆగస్టు28(సూర్యరేఖ)** మండల పరిధిలోని నందిగామ గ్రామంలో గత రెండు రోజుల కురుస్తున్న భారీ వర్షాల కారణంగా గురువారం వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఎన్ హెచ్ 765 డీజి బ్రిడ్జిని సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మెదక్ జిల్లా వ్యాప్తంగా భారీ వర్షాలు కురవడంతో భారీ నష్టం వాటిల్లింద న్నారు.ఈ వర్షాలకు ముంపు గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. నందిగామలో వరద తాకిడికి 765డీజి బ్రిడ్జి పూర్తిగా దెబ్బ తినడం జరిగిందని,ఈ వర్షాలకు ఎక్కడ ఎలాంటి ప్రాణం నష్టం జరగకుండా రాష్ట్ర ప్రభుత్వం ముందస్తు చర్యగా పోలీస్ యంత్రాంగం రెవిన్యూ వివిధ శాఖల అధికారులను అందుబాటులో ఉంచామని ప్రజలు భయాందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఈ వర్షాలకు పంటలు లేదా ఇండ్లు కూలిపోయిన వారికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,సహకారంతో బాధితులకు నష్టపరిహారం అందించేలా చర్యలు చేపడతామన్నారు.ఇండ్లు కూలిపోయిన వారికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యేలా చర్యలు తీసుకుంటామన్నారు. శిథిలా వ్యవస్థలో ఉన్న ఇండ్లలో నివాసం ఉన్నవారికి ప్రత్యామ్నాయంగా వేరే ఇండ్లలో ఉండేలా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు.రాష్ట్రంలో వరద బాధిత కుటుంబాలకు నష్టపరిహారం అందించేలా కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లవేళలా ముందుంటుందన్నారు.ఈ కార్యక్రమంలో మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే హనుమంతరావు,స్థానిక ఎంపీడీవో రాజి రెడ్డి,తాహసిల్దార్ శ్రీనివాస్,డిప్యూటీ తాహసిల్దార్ రమ్యశ్రీ,ఆర్ఐ,లు ప్రీతి,హిమాద్ మిషన్ భగీరథ ఏఈ బిక్షపతి,తాజా మాజీ సర్పంచ్ అమరసేనా రెడ్డి,మండల అధ్యక్షుడువెల్దుర్తి వెంకటేష్ గౌడ్ ముత్యంరెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రమేష్ రెడ్డి మాజీ సర్పంచ్ ఆకుల బాలయ్య బాజా రమేష్ నందిగామ గ్రామ అధ్యక్షులు అంజిరెడ్డి,కొమ్మట బాబు,శ్రీనివాస్ సుధాకర్,రిషికేష్, ఆంజనేయులు దేమే యాదగిరి అల్లాడి వెంకటేష్, సిద్ధరాములు తదితరులు ఉన్నారు.

# పాపన్నను ఆదర్శంగా తీసుకోవాలి





**మల్లాపూర్ ఎలిఫెంట్ చౌరస్తాలో సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహావిష్కరణ..**

**ముఖ్యఅతిథులుగా హాజరైన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,ఎంపీ ఈటెల రాజేందర్,మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్**

**ఉప్పల్,ఆగస్టు28(సూర్యరేఖ)** సర్దార్ సర్వాయి పాపన్న పోరాటస్ఫూర్తి హర్షనీయమని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్,లు అన్నారు.ఉప్పల్ నియోజకవర్గం మల్లాపూర్ ఎలిఫెంట్ చౌరస్తా లో మల్లాపూర్,మీర్ పేట్ హెచ్ బికాలనీగౌడ యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన శ్రీసర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ మహారాజ్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా స్థానిక ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్,మాజీ మంత్రివర్యులు వి.శ్రీనివాస్ గౌడ్,లు విచ్చేసి విగ్రహాన్ని ఆవిష్కరించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రాజకీయ ఆర్థిక,సాంఘిక సమానత్వం కోసం పోరాడిన సర్దార్ సర్వాయి పాపన్నను సమాజంలో ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకొని ముందుకెళ్లాలని సూచించారు. అనంతరం ఎంపీ ఈటల రాజేందర్ మాట్లాడుతూ...బహుజనుల రాజ్యాధికారం కోసం నాలుగు వందల సంవత్సరాల క్రితమే పోరాడిన ధీరుడు సర్వాయి పాపన్న అని కొనియాడారు. రాజకీయ ఆర్థిక సాంఘిక సమానత్వం కోసం పోరాడిన సర్దార్ సర్వాయి పాపన్నను సమాజంలో ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకొని ముందుకెళ్లాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ ,మీర్ పేట్ హెచ్ బికాలనీ కార్పొరేటర్ ప్రభుదాస్,మాజీ కార్పొరేటర్ గొల్లూరి అంజయ్య,పంజాల శ్రవణ్ కుమార్ గౌడ్,గజ్జెల సత్యరాజ్ గౌడ్,అంబాల నారాయణగౌడ్,రెళ్ళ వేములయ్యగౌడ్,గౌడ యువజన సంఘం నాయకులు,వివిధ పార్టీల నాయకులు వివిధ కుల సంఘాల నాయకులు సబ్బండ వర్గాల ప్రజలు పాల్గొన్నారు.

# వరద బాధితులకు భాజపా అండగా ఉంటుంది

**నీలం చిన్న రాజులు**

**కామారెడ్డి,ఆగస్టు28(సూర్యరేఖ)** వరద బాధితులకు భారతీయ జనతా పార్టీ అండగా ఉంటుందని భాజపా జిల్లా అధ్యక్షులు నీలం చిన్నరాజులు అన్నారు. కామారెడ్డి జిల్లాలో వరద ముంపు ప్రాంతాల్లో గురువారం పర్యటించి వరద బాధితులకు పార్టీ అండగా ఉంటుందని ఆయన అన్నారు.వరద పరిస్థితిపై కేంద్ర సహాయ మంత్రి పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్,తో ఫోన్లో మాట్లాడారు.హౌసింగ్ బోర్డ్ కాలనీ తాడ్వాయి మండలంలోని వివిధ గ్రామాలు మరియు లింగంపేట మండలంలోని లింగంపల్లి గ్రామం వద్ద కామారెడ్డి నుంచి వచ్చే రోడ్డు బ్రిడ్జి కూలిపోవడం జరిగింది. అక్కడి మండల పార్టీ అధ్యక్షులు క్రాంతి కుమార్ తో నేరుగా ఫోన్లో మాట్లాడి మండలంలోని గ్రామ ప్రజల పరిస్థితి తెలుసుకున్నారు.అక్కడే ఉన్న బాధితులతో ఫోన్లో మాట్లాడారు. బాన్సువాడ నియోజకవర్గంలో ఉన్న పరిస్థితులను తెలుసుకున్నారు.జుక్కల్ నియోజకవర్గంలోని మండల నాయకులతో మాట్లాడారు. డోంగ్లిలోని సిర్పూర్ గ్రామ బిజెపి మరియు మండల పార్టీ నాయకులతో వీడియో కాల్ మాట్లాడి ఎల్లవేళలా కార్యకర్తలకు ప్రజలకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు జిల్లాలోని భాజపా కార్యకర్తలు బాధితులకు ఆహార పదార్థాలు అందజేయాలని వారికి నీలం చిన్న రాజులు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బాణాల లక్ష్మారెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి రవీందర్రావు, జిల్లా రాష్ట్ర నాయకులు తుమ్మ బాలకృష్ణ,కడెం శ్రీకాంత్, సంకరి విట్టల్ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



## మధిర సత్యనారాయణ ఆధ్వర్యంలో గణేషుడికి ఘనంగా పూజలు..



**నాంపల్లి,హైద్రాబాద్,ఆగస్టు28(సూర్యరేఖ)** జియాగూడ ఇమాంపుర ప్రాంతంలో నవ భారత సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కుమారుస్వామి రూపంలొ గల గణేష్ భగవంతుడి విగ్రహ మండపంలో గణేషుడికి ముదటి పూజ కార్యక్రమానికి నవభారత సంఘం అధ్యక్షులు మధిర సత్యనారాయణ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి,మహా హారతి ఇచ్చారు.సంఘం సభ్యుడు బి.శివ కుమార్ కుటుంబ సభ్యులతో పాల్గొని 25 కిలోల లడ్డును సమర్పించారు.శివ కుమార్ ను సంఘం అధ్యక్షులు మధిర సత్యనారాయణ శాలువా కప్పి,పూలమాలతో సన్మానించారు.ఈ సందర్భంగా మధిర సత్యనారాయణ మాట్లాడుతూ...శివ కుమార్ భక్తి భావం ఎక్కువగా వున్నదని,ప్రతి సంవత్సరం గణేష్ భగవంతుడుకీ లడ్డును కుటుంబ సభ్యులతో విచ్చేసి పూజల అనంతరం భక్తి శ్రద్దలతో లడ్డును సమర్పిస్తారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షలు జీ.వినయ్ కుమార్,ప్ర.కార్యదర్శి వై.జస్వంత్ కుమార్ కోశాధికారి ఎం.మహేష్ బాబు,ప్రతినిధులు డి.సంతోష్ కుమార్ డి.లక్ష్మినారాయణ సి.ఆనంద్,ఏ.గౌతమ్,ఎం.నరేష్,ఎస్.అర్జున్ సి.నర్సింగ్ రావు,వి. అరుణ్, ఎస్.రాజా స్థానికులు,మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వరద ఉధృతి పంట నష్టంపై సమీక్ష నిర్వహించిన అదనపు కలెక్టర్..



**రామాయంపేట,ఆగస్టు28(సూర్యరేఖ)** రామాయంపేట మండలంలో వరద ఉధృతి,పంట నష్టంపై గురువారం మండల తహశీల్దార్ కార్యాలయాన్ని జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ సందర్శించి అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా అయన రామాయంపేట మండలంలో గత రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు మండల వ్యాప్తంగా వరదల వల్ల ప్రజలకు కలిగిన నష్టాలను మరియు పంట నష్టం పూర్తి స్థాయి సమాచారాన్ని అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ సమావేశంలో మండల తహసిల్దార్ రజనీకుమారి మండల ఎంపీడీవో శాజీలోద్దీన్,మండల వ్యవసాయ సంచాలకులు రాజ్ నారాయణ ఆర్ఐ గౌస్ మొయినుద్దీన్ రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## బాధితులకు అండగా ప్రభుత్వం..

**జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క**



**కామారెడ్డి,ఆగస్టు 28(సూర్యరేఖ)** వరద బాధితులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్కతెలిపారు గురువారం కామారెడ్డి జిల్లా కేంద్రంలో వరద ముంపు గురైన హౌసింగ్ బోర్డ్ జిఆర్ కాలనీలో మంత్రి పర్యటించారు.హౌసింగ్ బోర్డు వద్ద వరద దాటికి దెబ్బతిన్న బ్రిడ్జిని పరిశీలించారు.జిఆర్ కాలనీలో ముంపుకు గురైన ఇండ్లలో బాధితులను కలిసి వివరాలు అడిగి తెలుసుకున్నారు.కాలనీలోకి వస్తున్న నీటిని పరిశీలించారు.బాధిత కుటుంబాలకు షబ్బీర్ అలీ ఫౌండేషన్ ద్వారా పండ్లు ఆహార ప్యాకెట్లను పంపిణీ చేశారు అనంతరం మీడియా తో మాట్లాడుతూ...ఇంతటి విపత్తు జరగడం బాధాకరణమని మంత్రి అన్నారు.కామారెడ్డి ఎల్లారెడ్డి నియోజకవర్గాలు అర్ధరాత్రి మొదలైన వర్షం తెల్లారేసరికి బీభత్సం సృష్టించడం ఊహించని పరిమాణమని ఆమె తెలిపారు.వరదల దాటికి ఒక డాక్టర్ మరొక ఇద్దరు చనిపోయినట్టు తెలిసిందని ఆమె అన్నారు.కుటుంబాలను ఆదుకుంటామని ముఖ్యమంత్రి చెప్పారని ఆమె తెలిపారు.వరదాలపై ప్రభుత్వం ఎప్పటికప్పుడు అధికారులతో సమీక్షలు చేపడుతుందని అన్నారు.ప్రాణా నష్టం ఎక్కువగా జరకక పోవడం సంతోషకరమైన విషయమని,ఆస్తి నష్టం బాగానే ఉన్నట్టు తెలుస్తుందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని,అవసరమైతే తప్ప బయటకు రావద్దని అధికారులతో సమీక్ష చేపట్టి సహాయక చర్యలను ముమ్మరం చేస్తామని పేర్కొన్నారు.ఆస్తి నష్టం వివరాలను అధికారులతో సమీక్షిస్తామని తెలిపారు.మంత్రి వెంట ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ,జహీరాబాద్ పార్లమెంటు సభ్యులు సురేష్ కుమార్,కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్,సన్వన్ జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# భారీ వర్షాలకు గ్రామాలలోని యువకులు సైనికులా పని చేయాలి







**నందిగామలో కొత్త బ్రిడ్జి ఏర్పాటుకు కృషి చేస్తాం..**

**మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు**

**నిజాంపేట,ఆగస్టు28(సూర్యరేఖ)** భారీ వర్షాలకు ఆపదలో ఉన్న వారికి గ్రామాలలోని యువకులు సైనికులా పనిచేయాలని మెదక్ ఎంపీ రఘునందన్ రావు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఆయన గురువారం నిజాంపేట మండల పరిధిలోని నందిగామ గ్రామ శివారులో భారీ వర్షాలకు ధ్వంసమైన ఎన్ హెచ్ 765 డిజి బ్రిడ్జిని సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...భారీ వర్షాలకు చాలా చోట్ల రోడ్లు బ్రిడ్జిలు కూలిపోయాయని నేషనల్ హైవే రీజినల్ ఆఫీసర్ కృష్ణ కాంత్ మాట్లాడమని వారు సిబ్బందితో కలిసి ధ్వంసమైనటువంటి రోడ్లను పరిశీలిస్తున్నారని. వరద ఉదృతి తగ్గిన వెంటనే ఈ పాత బ్రిడ్జిని తొలగించి కొత్త బ్రిడ్జి నిర్మించాలని ఆదేశాలు జారీ చేశామన్నారు.ఢిల్లీకి నితిన్ గడ్కరి కార్యాలయానికి ప్యాక్స్ ద్వారా మెసేజ్ పంపించామన్నారు.ఈ సమయంలో గ్రామ యువకులంతా ప్రమాదంలో ఉన్న వారికి సహాయం అందించాలని కోరారు.నష్టపోయిన వారి కుటుంబాలకు అండగా ఉంటామని భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో స్థానిక తహసిల్దార్ శ్రీనివాస్ డిప్యూటీ తాహసిల్దార్ రమ్యశ్రీ,ఎంపీడీవో రాజిరెడ్డి,ఆర్ఐలు ప్రీతి హిమాద్,మిషన్ భగీరథ ఏఈ బిక్షపతి,బిజెపి జిల్లా అధ్యక్షుడు మల్లేశం మండల అధ్యక్షులు చంద్రశేఖర్,శ్రీనివాస్,నరేష్ మహంకాళి, సిద్ధరాంరెడ్డి, అయాగ్రామాల కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# నిజాంపేట వ్యాప్తంగా చెరువులు కుంటలు ఉధృతంగా ప్రవహిస్తున్న వైనం








**అప్రమత్తమైన అధికారులు చెరువులను సందర్శించకుండా భారీ గేట్లు ఏర్పాటు**

**నిజాంపేట,ఆగస్టు28(సూర్యరేఖ)** మండల వ్యాప్తంగా గత రెండు రోజుల నుండి ఎడతెరిపు లేకుండా భారీ వర్షాలు కురిసాయి.ఈ భారీ వర్షాలకు నిజాంపేట మల్కాచెరువుతోపాటు, నందిగామ సాయచెరువు,చల్మెడ సోమయ్య చెరువు చల్మెడ వాగు,ఉధృతంగా ప్రవహిస్తున్నాయి.ఈ నేపథ్యంలో స్థానిక ఎస్సై రాజేష్,ఎంపీడీవో రాజిరెడ్డి,రెవెన్యూ సిబ్బంది అధికారులు కలిసి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా బందోబస్తు ఏర్పాటు చేశారు.అలాగే నిజాంపేటలో 765 డీజి రోడ్డుపై వరద ప్రవహించడంతో పలువురు ఇండ్లలోకి నీళ్లు చేరడంతో మండల అధ్యక్షుడు వెల్దుర్తి వెంకటేష్ గౌడ్,జెసిబి సహాయంతో నీటిని తొలగించారు.ఈ వర్షాలకు నిజాంపేటకు చెందిన పంపరి భూమయ్య,పెద్ద పైడి అంజిరెడ్డి,ల ఇండ్లుపాక్షికంగా కూలిపోయాయి.అలాగే నగరం గ్రామంలో మూడు పూరి గుడిసెలు రెండుపెంకుటిల్లు పాక్షికంగా కూలిపోవడం జరిగింది.వారిని గ్రామపంచాయతీలో నివాసం కల్పించారు.శిధిలా వ్యవస్థలో ఇండ్లు ఉన్న ఉన్నవారు గ్రామపంచాయతీలో ఉండేలా చర్యలు చేపట్టామన్నారు.అలాగే పలు గ్రామాలలో వరద ఉధృతితో ఇండ్లలోకి చేరడంతోఇబ్బందుల్లో






గురయ్యారు.అలాగే చెరువులు కుంటలు వాగులు ఉదృతంగా ప్రవహించడంతో చెరువుల వద్దకు ఎవరు వెళ్ళవద్దని అలాగే ఈ వర్షాలకు విద్యుత్ స్తంభాలను తాగకుండా ఉండాలని వినాయక మండపాల వద్ద నిర్వాహకులు జాగ్రత్తలు చేపట్టాలని స్థానిక ఎస్ఐ రాజేష్ తెలిపారు.అలాగే రామాయంపేట సిద్దిపేట వెళ్లే రహదారి లో నందిగామ వద్ద బ్రిడ్జి దెబ్బతినడంతో రాకపోకలు నిలిపేసామని ప్రయాణికులు గమనించాలన్నారు. ఏదైనా అత్యవసర సమయం ఉంటేనే బయటకు వెళ్లాలని ఏదైనా సమస్య ఏర్పడితే 100కు డయల్ చేయాలని మండల ప్రజలకు సూచించారు.

# హబ్సిగూడ ఐఐసిటి వద్ద బాటిల్ నెక్ రోడ్డును వెడల్పు చేయండి..

**ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**

**ఉప్పల్,ఆగస్టు28 (సూర్యరేఖ)** నాచారం ప్రధాన రహదారి హబ్సిగూడ చౌరస్తా నుండి నాచారం వెళ్లే దారిలో ఎడమవైపు ఐఐసిటి ఇన్స్టిట్యూట్,కుడివైపు ఐసిటి క్వార్టర్స్ ఉన్నాయి. ఈ రెండింటి మధ్యలో ఉన్న ఈరహదారి చాలా చిన్న రోడ్డు కేవలం రెండు వైపులా కలిసి 50 అడుగుల రోడ్డు మాత్రమే ఉన్నది.పెరిగిన జనాభా వల్ల నాచారం నుండి ఎవరైనా హబ్సిగూడ వరకు వచ్చేవారికి లేదా హబ్సిగూడ నుండి నాచారం వెళ్లే వారికి ఈఐఐసిటి వద్ద బాటల్ నెక్ అవటం వలన నిత్యం ట్రాఫిక్ సమస్యలతో ప్రజల తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.ఇదే విషయమై ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి ఐఐసిటి డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డిని కలిసి రోడ్డు వెడల్పుకు సహకరించాలని కోరడం జరిగింది.దానికి ఐఐటి డైరెక్టర్ సానుకూలంగా స్పందిస్తూ ఎమ్మెల్యేకి సమాధానం ఇస్తూ లెటర్ రాయడం జరిగింది. అందులో జిహెచ్ఎంసి అధికారుల ద్వారా రోడ్డు వెడల్పు కొరకు లెటర్ ఇవ్వవలసిందిగా కోరడం జరిగింది.ఇదే విషయమై జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ ని ఎమ్మెల్యే కలిసి ఐఐసిటి వద్ద రోడ్డు వెడల్పు కొరకు కావలసిన కార్యాచరణ రూపొందించాలని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్ పాల్గొన్నారు.




## భారీ వరదలు సైతం లెక్క చేయకుండా వరదలో చిక్కుకున్న బాధిలకు అండగా నిలిచినా ఎమ్మెల్యే మదన్మోహన్



**కామారెడ్డి,ఆగస్టు28(సూర్యరేఖ)** కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని రాజంపేట మండలం కొండాపూర్,నడిమితండా, ఎల్లాపూర్ తండా పళ్ళు గుట్టతండా గ్రామంలో ఎమ్మెల్యే మదన్మోహన్ పర్యటించారు.భారీ వర్షాలు వరదల కారణంగా ద్వాంసమైన రోడ్స్ బ్రిడ్జిలు, పంట పొలాలు ఇల్లు ఎమ్మెల్యే పరిశీలించారు. అనంతరం అధికారులతో మాట్లాడి నష్టం జరిగిన అంచనా వేసి నివేదికను అందించాలని అన్నారు. భాదితులకు బ్రేడ్స్,పళ్ళు గ్రామంలో ఎమ్మెల్యే పంపిణి చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,మండల సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి క్యాంపు కార్యాలయంలో వినాయక చవితి ప్రత్యేక పూజలు..



**బెల్లంపల్లి,ఆగస్టు28 (సూర్యరేఖ)**బెల్లంపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వినాయక చవితి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి స్వయంగా వినాయకుని ప్రతిష్టించి పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన రాష్ట్ర ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో పాడిపంటలతో అష్టైశ్వర్యాలతో ఉండాలని గణనాధుని ప్రార్ధించారు. విఘ్నాలు తొలగించే వినాయకుడి ఆశీస్సులు ప్రతి ఇంటికి చేకూరాలని ఆకాంక్షించారు.ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో నవరాత్రి ఉత్సవాలను జరుపుకుని లంబోదరుని కృపతో కుటుంబాల్లో శాంతి,అభివృద్ధి నెలకొనాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు,మాజీ ప్రజాప్రతినిధులు, భక్తులు పాల్గొన్నారు.

## లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి..



**పాక జ్ఞానేశ్వరి రవిప్రసాద్.**

**కామారెడ్డి,ఆగస్టు28 (సూర్యరేఖ)** కామారెడ్డి జిల్లా కేంద్రంలో భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు ఆందోళన చెందవద్దని కామారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు పాకజ్ఞానేశ్వరి రవిప్రసాద్ అన్నారు. మున్సిపల్ అధికారులు అప్రమత్తంగా ఉండి పర్యవేక్షణ చేయాలని ఆమె ఆదేశించారు.లోతట్టు ప్రాంతాల్లో నివాసం ఉండే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.బోయ గల్లిలో ఆంగల్ మల్లేష్ పాత ఇల్లు కూలిపోవడం బాధాకరం సానిటరీ ఇన్స్పెక్టర్ నాగేష్ మున్సిపల్ సిబ్బంది మల్లికార్జున్ వార్డు ఆఫీసర్ హరీష్ తో మాట్లాడడం జరిగిందని,వర్షం తగ్గగానే పాత ఇల్లు క్లియర్ చేయడం జరుగుతుందని ఆమె తెలియజేశారు.

## బాధితులకు అండగా షబ్బీర్ అలీ ఫౌండేషన్ ట్రస్ట్..




**కామారెడ్డి,ఆగస్టు28(సూర్యరేఖ)** వరద బాధితులకు అండగా షబ్బీర్ అలీ ఫౌండేషన్ ట్రస్ట్ సహాయ సహకారాలు అందజేస్తుంది.గురువారం కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో వరద బాధితులకు ఆహారం పండ్లు పాలు అందజేశారు.అనంతరం కైలాస్ శ్రీనివాసరావు మాట్లాడుతూ...కామారెడ్డి జిల్లాలో భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు ఆందోళన చెందవద్దని,ధైర్యంగా ఉండాలని కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కిరణ్ శ్రీనివాస్ తో పాటు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# స్కాలర్షిప్లను విడుదల చేయాలని వినాయకునికి వినతి పత్రాన్ని అందించిన ఏబీవీపీ నాయకులు




**నిజాంపేట,ఆగస్టు28(సూర్యరేఖ)** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ నిజాంపేట మండల కేంద్రంలో ఏబీవీపీ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్స్ స్కాలర్షిప్లను విడుదల చేయాలని"వినాయకుని"కి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు బండారి ప్రశాంత్ మాట్లాడుతూ... రాష్ట్ర ముఖ్యమంత్రి అజ్ఞానం తొలగించి,తగిన బుద్ధి చెప్పి విద్యార్థులకు పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్స్ మరియు స్కాలషిప్లను విడుదల చేసేలాగా దీవించాలని వినాయకుడిని వేడుకోవడం జరిగింది అని అన్నారు.ప్రభుత్వాలు మారిన విద్యార్థుల గోసలు మారడం లేదని,ఆరు పథకాల పేరిట రాష్ట్రాన్ని ఆగం చేసిండు.ఈ ముఖ్యమంత్రి అని మండిపడ్డారు.విద్యార్థులకు రావాల్సిన ఫీజు రియంబర్స్మెంట్స్ మరియు స్కాలర్షిప్లను విడుదల చేయకుండా కాలక్షేపం గడుపుతున్నాడు అని అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగాన్ని పూర్తిగా విస్మరించిందని విద్యార్థులకు రావలసిన ఫీజులను 8300 కోట్లను పెండింగ్ లో పెట్టింది. తద్వారా విద్యార్థులు ఉన్నత చదువులకు వెళ్లాలంటే కళాశాల యాజమాన్యాలు ఫీజులు చెల్లించాలని విదార్థుల దగ్గరి నుండి వసూలు చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది.హాస్టల్లో కనీసం మౌళిక వసతులు లేకుండా విద్యార్థులు అనారోగ్యానికి గురై చనిపోతున్న ఈ ముఖ్యమంత్రి నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరించడం చాలా బాధాకరమని అన్నారు. ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్లను వెంటనే విడుదల చేయాలనిలేని పక్షంలో ఏబీపీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు జస్వంత్ రఘు,భాను నవదీప్,తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక గణపతి హెూమంలో పాల్గొన్న రామంతపూర్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు





**ఉప్పల్,ఆగస్టు28 (సూర్యరేఖ)** గణేష్ నవరాత్రుల సందర్భంగా రామంతపూర్ కట్టమైసమ్మ దేవాలయంలో ఏర్పాటు చేసిన గణనాథుని వద్ద ప్రత్యేక గణపతి హెూమం కార్యక్రమంలో రామంతపూర్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకటరావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకటరావు మాట్లాడుతూ... గణనాథుడు విఘ్నాలను తొలగించి సర్వజనులకు సుఖసంతోషాలు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని మనసారా ప్రార్థిస్తు రామంతపూర్ ప్రజలు అభివృద్ధి ఆనందం,ఐకమత్యంతో ముందుకు సాగాలని గణపతి ఆశీస్సులు కోరుకుంటున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో నవీన ఆచార్యవాక నరసింహారావు,రాణా ప్రతాప్,తదితరులు పాల్గొన్నారు.

# రామాయంపేటలో వరద ప్రభావిత ప్రాంతాల్లో రాష్ట్ర మంత్రి దామోదర్ నరసింహ పర్యటన

**లోతట్టు ప్రాంతాల్లో ఉన్న ప్రజలకు సహాయక చర్యలను చేపట్టాలని అధికారులకు ఆదేశాలు..**



**రామయంపేట ఆగస్టు 28 (సూర్య రేఖ)** గత రెండు రోజుల నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న అతి భారీ వర్షాల వల్ల రామాయంపేట జలదిగ్బంధంలో చిక్కుకుందన్నారు.గత రెండు రోజుల నుండి భారీ వర్షాలలో చిక్కుకున్న 60 మందిని జిల్లా డిజాస్టర్ యంత్రాంగం,రెవిన్యూ, పోలీసులు,వైద్య ఆరోగ్యశాఖ అధికారులు కాపాడారన్నారు.ఇద్దరూ వ్యక్తులు గల్లంతయ్యారన్నారు.వరదల్లో కొట్టుకుపోయిన ఒకరి మృతదేహం లభించిందని మంత్రి వెల్లడించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిరంతరం పర్యవేక్షిస్తున్నారన్నారు.ప్రభుత్వం పూర్తి అప్రమత్తతో ఉందన్నారు.జిల్లాకు చెందిన ప్రభుత్వ యంత్రాంగం ప్రజలను కాపాడే పనిలో నిమగ్నమై ఉన్నారన్నారు. వరద ప్రాంతాల్లో,లోతట్టు ప్రాంతాల్లో చేపట్టిన సహాయక చర్యలపై జిల్లా కలెక్టర్, ఎస్పీలతో మంత్రి టెలిఫోన్లో సమీక్షించారు. గత 50 ఏళ్లలో ఇంతటి భారీ వర్షాలను చూడలేదని స్థానిక ప్రజలు మంత్రికి తెలిపారు. మెదక్ జిల్లాలోని రామాయంపేటలోని బీసీకాలనీ నీటి మునిగిన ఇండ్లను,వరదని ఉద్రిత్తిని మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావుతో కలిసి మంత్రి దామోదర్ రాజనర్సింహ పరిశీలించారు. లోతట్టు ప్రాంతాలలో నివసిస్తున్న స్థానిక ప్రజలను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. లోతట్టు ప్రాంతాలలో ఉన్న ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించి వారికి నిత్యవసర వస్తువులను భోజనాలను బట్టలను బెడ్ షీట్లను అందజేయాలని మంత్రి దామోదర్ రాజనర్సింహ రెవిన్యూ అధికారులను ఆదేశించారు. నిజాంపేట మల్కచెరువు కోనాపుర్,నందిగామ రోడ్డులో దెబ్బతిన్న బ్రిడ్జి, సాయి చెరువు అలుగులను క్షేత్ర స్థాయిలో మంత్రి దామోదర్ రాజనర్సింహా పరిశీలించారు. వచ్చే రెండు మూడు రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో వరద ప్రభావిత ప్రాంతాలలోని ప్రజలు రెవిన్యూ పోలీస్ డిజాస్టర్ మేనేజ్మెంట్ సిబ్బందికి సహకరించాలని మంత్రి ప్రజలకు సూచించారు.భారీ వర్షాల కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు సురక్షితమైన ప్రదేశాలలో ఉండాలని సూచించారు.దెబ్బతిన్న ఇండ్లు,పాక్షికంగా దెబ్బతిన్న ఇండ్లు పరిశీలించారు. ప్రభుత్వం పూర్తి అప్రమత్తతో ఉందన్నారు.జననష్టం జరగకుండా నష్ట నివారణ చర్యలను చేపడుతున్నామన్నారు. దెబ్బతిన్న రోడ్లను త్వరలో పునరుద్ధరిస్తామన్నారు. పంట నష్టం,ఆస్తి నష్టం అంశాలను రెవిన్యూ యత్రాంగం అంచనాలు రూపొందిస్తున్నారన్నారు. గత 50 ఏళ్ల చరిత్రలో ఇంతటి వర్షం కురవలేదన్నారు. రామాయంపేట, కామారెడ్డి,మెదక్ లలోని కొన్ని మండలాలలో ప్రాంతాలలో సుమారు 200 మిల్లీమీటర్ల వర్ష పాతం నమోదయిందని అన్నారు.ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ప్రభుత్వం పూర్తి సహాయ సహకారాలు అందజేస్తుందని మంత్రి వెల్లడించారు.ప్రజలకు పూర్తి అండగా ప్రభుత్వ యంత్రాంగం ఉందన్నారు.మంత్రి దామోదర్ రాజనర్సింహా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు,రాష్ట్ర, జిల్లాస్థాయి అధికారులు నిరంతరం సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నామన్నారు

## మండల స్థాయి క్రీడా పోటీలు ప్రభుత్వ, ప్రైవేటు, పిఈటిలతో సమావేశం..



**నారాయణపేట,ఆగస్టు28(సూర్యరేఖ)** జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశాల మేరకు స్థానిక మండల విద్యాధికారి కార్యాలయంలో మండల స్థాయిలో స్థానిక మండల విద్యాధికారి అనిల్ కుమార్ గౌడ్ సమక్షంలో 69 ఎస్ జిఎఫ్ గేమ్స్ సంబంధించిన మండల స్థాయి క్రీడా పోటీల నిర్వహణ గురించిమండలంలోని ప్రభుత్వ,ప్రైవేటు యాజమాన్యాల పిఈటిలతో సమావేశము ఏర్పాటు చేసి సెప్టెంబర్ ఫస్ట్ వీక్ లో జరిగే మండల స్థాయి స్కూల్ గేమ్స్ గురించి చర్చించడం జరిగింది. మండలస్థాయిలో టోర్నమెంట్ కంసెలక్షన్స్ చేయాలని నిర్ణయించడం జరిగింది.ఇట్టి సమావేశానికి ఎంఈఓ అనిల్ కుమార్ గౌడ్ అధ్యక్షత వహించారు. ఈసమావేశంలో జిల్లా డివైస్ ఓ శక్తి వెంకటేష్,వివిధ పాఠశాలల పీడీలు,పీఈటీలు హాజరవడం జరిగింది.

## ఆనాటి విద్యుత్తు ఉద్యమ పోరాట ఫలితమే రైతులకు ఉచిత విద్యుత్తు అందుంతుంది..



**నారాయణపేట,ఆగస్టు28 (సూర్యరేఖ)** దామరగిద్దమండల కేంద్రంలో విద్యుత్తు పోరాటంలో అసువులు బాసిన సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో అమరవీరులకు ఘనంగా నివాళ్లు అర్పించారు.ఈ సందర్భంగా సీపీఎం జిల్లా నాయకులు గోపాల్,సీపీఎం మండల కార్యదర్శి అంజిలయ్యగౌడ్ మాట్లాడుతూ...ఉమ్మడిరాష్ట్రంలో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రపంచ బ్యాంకు ఆదేశాలతో విద్యుత్తు ప్రైవేట్ కరణ చేసి వ్యవసాయ మోటార్లకు మీటర్లు పెట్టి,అధిక కరెంటు బిల్లులు వసూలు చేస్తుంటే,విద్యుత్తు ప్రైవేటు కరణ ఆపాలని కోరుతూ నిరసన చేపట్టిన సీపీఎం వామపక్ష పార్టీలర్యాలీ మీద విచక్షణ రహితంగా కాల్పులు జరిపితే ముగ్గురు వీరులు అమ రులయ్యారని,అనేకమందికి గాయాలయ్యాయని అన్నారు.ఆ పోరాట ఫలితమే నేటికి రైతులకు ఉచిత విద్యుత్తు పథకం అని అన్నారు.కార్యక్రమంలో సీపీఎం నాయకులు మహేష్ కుమార్ గౌడ్, జోషి,శివకుమార్,మోహన్,మహేష్,తదితరులు పాల్గొన్నారు.

## మెదక్ ఎస్పీ కార్యాలయంలో ముఖ్యమంత్రి సమీక్ష సమావేశం..



**రామాయంపేట,ఆగస్టు28(సూర్యరేఖ)**ఎంపీ రఘునందన్ నాలుగు ప్రధాన డిమాండ్లు..సీఎం రేవంత్ వెంటనే స్పందన..మెదక్: రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురువారం మెదక్ ఎస్పీ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు పాల్గొని ప్రజల అభివృద్ధి సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువచ్చారు. మెదక్ బూరుగుపల్లి రాజాపేట కామారెడ్డి రహదారిలో లెవెల్ బ్రిడ్జిలు ఎత్తు పెంచాలని, రహదారిని డబుల్ రోడ్గా విస్తరించాలని ఎంపీ విజ్ఞప్తి చేశారు.దీనిపై సీఎం వెంటనే స్పందించి పంచాయతీరాజ్ పరిధి నుంచి ఆర్ బికి మార్పు చేసి డబుల్ రోడ్గా విస్తరించేందుకు కలెక్టరుకు ఆదేశాలు జారీ చేశారు.పిల్లికోటాల సబ్స్టేషన్ వరదలతో మునిగిపోయిన 33 కెవి సబ్స్టేషన్ బదులుగా కొత్త స్థలంలో రూ.3 నుంచి రూ.5 కోట్ల వ్యయంతో కొత్త సబ్స్టేషన్ ఏర్పాటు చేయాలని ఎంపీ అభ్యర్థించారు.దీనిపై సీఎం అధికారులకు వెంటనే చర్యలు చేపట్టాలని ఆదేశించారు.రామాయంపేట మహిళా డిగ్రీ కళాశాల ప్రస్తుతం 350 మంది విద్యార్థినులు ప్రైవేట్ భవనంలో ఇబ్బందులు పడుతున్న విషయాన్ని ఎంపీ ప్రస్తావించారు. దీనిపై సీఎం స్పందిస్తూ రామాయంపేటలో కొత్త మహిళా రెసిడెన్షియల్ కళాశాల స్థాపనకు స్థలం కేటాయించి ప్రతిపాదనలు పంపితే వెంటనే మంజూరు చేస్తాను అని హామీ ఇచ్చారు. రామాయంపేట బస్ డిపోరామాయంపేటలో పూర్తి సౌకర్యాలతో కొత్త బస్ డిపో ఏర్పాటు చేయాలని ఎంపీ విజ్ఞప్తి చేశారు.సీఎం దీనిని పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటాను అని భరోసా ఇచ్చారు.

**హైలైట్ బాక్స్ న్యూస్:**

"ఎంపీ రఘునందన్ అభ్యర్థనలు సమంజసమైనవే.. ప్రజల అవసరాల దృష్ట్యా వెంటనే చర్యలు తీసుకుంటాం" సీఎం రేవంత్ రెడ్డి

# వెన్నెల్లో సూర్యుడు హాకీ మాంత్రికుడు మేజర్ ధ్యాన్చంద్

**1000 గోల్స్ సాధించి హాకీ చరిత్రలో నిలిచాడు..**
**ప్రపంచ నియంత హిట్లర్ను ఆశ్చర్యపరిచి జర్మనీ ఓడించాడు..**
**మూడుసార్లు వరుసగా భారతదేశానికి ఒలంపిక్ బంగారు పథకాలు అందించాడు..**
**క్రికెట్ గాడ్ ఫాదర్ బ్రాడ్మెట్ తో ప్రశంసపొందాడు..**
**జీవితమంతా అంకితభావంతో దేశ కీర్తిని పెంచాడు..**
**అసమాన ఆ హాకీ వీరుని పేరుపై ఎన్నో గౌరవ పురస్కారాలు..**
**ఆయన జన్మదినాన్ని జాతీయ క్రీడా దినోత్సవంగా ప్రకటించారు..**
**ఈ గొప్ప క్రీడాకారుని కాంస్య విగ్రహాన్ని మెదక్ స్టేడియం వద్ద మళ్లీ స్థాపించాలి..**
**ఆయన విగ్రహ స్థాపన జరగాలని కోరుతున్న క్రీడా శిక్షకులు క్రీడాకారులు..**





**రామాయంపేట,ఆగస్టు28(సూర్యరేఖ)** అసమాన నైపుణ్యత కఠోర సాధన తిరుగులేని ఏకాగ్రత శరీర వ్యాయామం నిరంతర పోరాట ప్రతిభ ఇవన్నీ ఉత్తమ క్రీడాకారుని అత్యున్నత,,మార్గానికి సోపానాలు ఒక క్రీడాకారుడు కింది స్థాయి నుంచి ఉన్నత ప్రపంచ స్థాయికి ఎదగడానికి ఎన్నో ఏండ్లు ప్రయత్నించవలసి ఉంటుంది,అలా సాధనతో గ్రామస్థాయి నుంచి జాతీయ స్థాయికి ఎదగడానికి ఎన్నో అవంతరాలను పోటీలను అధిగమించాలి ఇక ప్రపంచ స్థాయికి ఎదగాలంటే వందల దేశాల నైపుణ్యాల కంటే అత్యున్నత నైపుణ్యాన్ని ప్రదర్శించవలసి ఉంటుంది.కానీ అందులోనే మార్మికమైన ప్రదర్శన కనబరిస్తే అద్భుతాలను మహాద్భుతంగా మారుతుంది. మనదేశంలో పుట్టిన ఒక మహా క్రీడాకారుని ప్రపంచ హాకీ చరిత్రలో నవరత్నాలు లిఖించబడింది.ఆయనే మేజర్ ధ్యాన్ చంద్ ఆయన సాధించిన హాకీ క్రీడా విజయాలు ఇప్పటికీ ఎప్పటికీ కూడా తిరిగి రాయలేకుండా చరిత్రలో నిలిచిపోయాయి.అంటే ఆయన భావి భారత ప్రపంచ క్రీడాకారులకు మార్గదర్శిగా నిలిచిపోయారు.ధ్యాన్చంద్1905 ఆగస్టు 29న అలహాబాద్ లో జన్మించారు.వారి తల్లిదండ్రులకి తనతో పాటు సోదరులు కూడా ఉన్నారు.ధ్యాన్చంద్ అన్న ఇతన్ని హాకీ ఆడమని ప్రోత్సహించడంతో 16 సంవత్సరాల వయసునుండే హాకీ ఆడడం సాధన చేయడం ప్రారంభించాడు. అనితరమైన ఆయన సాధన ఆరాధ్య భావంతో హాకీ సాధన చేయడం ప్రారంభించాడు.హాకీ స్టిక్ను తల కింద పెట్టుకొని నిద్రించేవాడు.సైన్యంలో చేరిన తర్వాత ప్రత్యేకంగా ఆయన ప్రాక్టీస్ నిర్వహించేవాడు. వెన్నెల రాత్రుల్లో ఒక్కడే రాత్రంతా చేసేవాడు. అతన్ని చంద్రుడు చాంద్ అనే పేరు పెట్టి పిలిచేవారు.ఆస్ట్రేలియా పర్యటనలో అతడు హాకీ టీంతో పర్యటించినప్పుడు..500 పైగా గోల్స్ ఇండియా ఆ దేశాలపై సాధించింది.నీ వాటిలో 230 గోల్స్ ధ్యాన చంద్ సాధించాడు.ఒలంపిక్ లో భారతదేశానికి వరుసగా 1928,1932,1936 సారధిగా బంగారు పతకాలను అందించాడు.క్రీడా చరిత్రలో వెయ్యి గోలు సాధించి ఎప్పటికీ ఎవరు కూడా సాధించని ఘనతసాధించి పెట్టాడు.1936 ఆగస్టు 15 ఒలంపిక్స్ ఫైనల్ మ్యాచ్ జర్మనీ దేశం బెర్లిన్ లో జరుగుతున్న సమయంలో ప్రపంచ నియంత హిట్లర్ స్టేడియంలో కూర్చొని జర్మనీ భారత్ మధ్య జరుగుతున్న ఆటను గమనిస్తున్న సమయంలో ధ్యాన్చంద్ తన హాకీ స్టిక్ తో ప్రత్యర్థి ఆటగాలను మాయాజాలంతో హాకీ పంతులు స్టిక్ కు అంటుకున్నదా అన్నట్లు తీసుకువెళ్లి గోళ్లు 8,1 గోల్తో సాధించాడు.అంతా చూస్తున్న హిట్లర్ ధ్యాన్చంద్ వద్దకు వచ్చి మా దేశ పౌరసత్వం ఇచ్చి సేనాధిపతి పదవి ఇస్తాను వస్తావా అని అడిగాడు. కానీ ధ్యాన్చంద్ ఏమాత్రం తోనిక కుండ ఆ దేశాన్ని నేను అమ్మదల్చుకోలేదు.అని జవాబు ఇచ్చాడు ఇక్కడున్న వారంతా ఎంతో భయపడుతున్నారు. ఎందుకంటే ప్రపంచ నియంత ముందు అలా మాట్లాడితే ఏ శిక్ష విధిస్తాడు అని అనుకున్నారు.కానీ హిట్లర్ మాత్రం అతని ధైర్యానికి దేశభక్తికి ఎంతో ప్రశంసించాడు.మైదానంలో పాదరసముల కదులుతూ బంతి హాకీ స్టిక్ కు అంటుకున్నదా అంటుకునే మాయజాలంతో మంత్రముగా ప్రత్యర్థులను మాయ చేసి గోల్కొట్టే నైపుణ్యానికి హాకీ మాంత్రికునిగా పేరు పెట్టారు ఇలాంటి క్రీడాకారుడు భారతదేశంలో పుట్టడం భారతదేశానికి ప్రపంచ చరిత్రలో వన్నె తేవడం భారతీయుల అదృష్టంగా భావించాలి అతని పేరుపైలో ఒక మైదానం యూనివర్సిటీలో ఒక భాగానికి ఆయన పేరు పెట్టారు కానీ ఇంత అత్యున్నత హాకీ మాంత్రికునికి ఇప్పటివరకు భారత అత్యున్నత భారతరత్న ఇవ్వకపోవడం విచారకరమని క్రీడా పండితులు అంటున్నారు. ఆయన జన్మదినాన్ని జాతీయ క్రీడా దినోత్సవంగా ప్రకటించిన ప్రభుత్వం ఇప్పటికైనా ఆయనకు భారతరత్న ఇస్తే ప్రపంచమంతా కూడా సంతోషిస్తుంది.ప్రశంసిస్తుంది. మెదక్ పట్టణంలో గత 10 సంవత్సరాల క్రితం క్రీడాకారులు క్రీడా శిక్షకులు అభిమానులంతా కలిసి నేటి ఇందిరా గాంధీ స్టేడియం ముందు ఆయన కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేశారు.ప్రతి సంవత్సరం అక్కడే ఆయన జన్మదిన జరుపుకోవడం తెలంగాణలోనే రెండవ ధ్యాన్చంద్ విగ్రహంగా మెదక్ పట్టణానికి కానీ గత నాలుగు సంవత్సరాల క్రితం రాజకీయ దుర్బుద్ధి మరియు అధికారుల నిర్లక్ష్యం వల్ల విగ్రహాన్ని తొలగించి అక్కడ ఇప్పటివరకు ఏమి కూడా నిర్మించకుండా ఉండడమే కాకుండా నేను విగ్రహాన్ని స్టేడియంలో మూలలో ముక్కలుగా చేయడం అభిమానులకు ఎంతో బాధ కలిగించింది. ఇప్పటికైనా ఆయన విగ్రహాన్ని తిరిగి ఆస్థలంలో కలెక్టర్ మున్సిపల్ అధికారులు తిరిగి నిర్మించాలని క్రీడాభిమానులకు యొక్క చరిత్ర ఆయన ఆశీస్సులు క్రీడాకారులు ఉత్తేజం చెందడానికి అవసరమవుతుంది.ఈ విషయమై మెదక్ మత్త భూపతిపూర్ వ్యాయామ ఉపాధ్యాయుడు. మాట్లాడుతూ...ఎంతో ప్రతిష్టంగా ధ్యాన్చంద్ విగ్రహం వల్ల క్రీడాకారుల్లో సాధన ముందుకు వెళుతుందన్నారు.ఒక విగ్రహం స్ఫూర్తి చరిత్ర క్రీడాకారుల కోసం కాబట్టి వెంటనే విగ్రహాన్ని అక్కడ తిరిగి స్థాపించాలని ఆయన కోరారు.ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు క్రికెట్ అధ్యక్షుడైన బసన్నపల్లి మల్లేష్.మాట్లాడుతూ...ఒక లెజెండ్ క్రీడాకారుడు అయినా ఆయన స్ఫూర్తి ప్రపంచమే కోరుకుంటున్నప్పుడు భారతదేశ క్రీడాకారులకు ధ్యాన్చంద్ చరిత స్ఫూర్తి కలగాలంటే తప్పనిసరిగా మెదక్ పట్టణంలో అక్కడ ఆయన విగ్రహాన్ని స్థాపించాలని ఎమ్మెల్యే,కలెక్టర్ డివై ఎస్ ఓ మున్సిపల్ అధికారులు ముందుకు వచ్చి డిమాండ్ చేశారు.రామాయంపేట యువజ్యోతి స్పోర్ట్స్ క్లబ్ అండ్ ఫుట్బాల్ అకాడమీ ఆధ్వర్యంలో గత 20 సంవత్సరాలుగా ధ్యాన్చంద్ జన్మదినం సందర్భంగా క్రీడా పోటీలు 2కె,3కె రన్నింగ్ పోటీలు నిర్వహిస్తున్నారు.ఆయన స్వరకార్థం హాకీ క్రీడను ప్రదర్శనగా ప్రతి సంవత్సరం నిర్వహించడం జరుగుతుందని అకాడమీ కోఆర్డినేటర్ సత్యనారాయణ తెలిపారు .

## బెల్లంపల్లి 28వ వార్డులో వినాయక మండపాలకు సహాయం చేసిన బీఆర్ఎస్ పార్టీ

**బెల్లంపల్లి,ఆగస్టు28(సూర్యరేఖ)** వినాయక చవితి సందర్భంగా బెల్లంపల్లి 28వ వార్డులోని పలు వినాయక మండపాలకు బీఆర్ఎస్ పార్టీ వార్డు ఇంచార్జ్ నజిమా,అలీ భాయ్ సహాయ సహకారాలు అందించారు.ఒక మండపానికి లడ్డు, మరొక మండపానికి పంకా,ఇంకొక మండపానికి తొమ్మిది రోజుల నైవేద్యానికి నూనె, అలాగే అన్నదానానికి కావలసిన కూరగాయలు బియ్యం అందజేశారు.ఈ సందర్భంగా నజిమా మాట్లాడుతూ...అందరూ పండుగను ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు.చివరి రోజు మహిళలకు చీట్లు వేసి చీరలు పంపిణీ



చేయనున్నట్లు తెలిపారు.కుల మతాలకు అతీతంగా సహాయం చేసినందుకు వార్డు ప్రజలు,మహిళలు వార్డు ఇంచార్జ్ నజిమా,అలీ భాయ్‌లకు హర్షం వ్యక్తం చేశారు.

## మద్యం మత్తులో మహిళపై అఘాయిత్యానికి యత్నించిన వ్యక్తి అరెస్టు..



**మందమర్రి,ఆగస్టు28 (సూర్యరేఖ)** మద్యం మత్తులో మహిళపై అఘాయిత్యానికి యత్నించడమే కాకుండా ఆమెను ఇష్టం వచ్చినట్లుగా కొట్టిన వ్యక్తిపై గురువారం పోలీసులు కేసు నమోదు చేశారు.పట్టణంలోని మొదటి జోన్ కు చెందిన 55 సంవత్సరాల మహిళను ఆమె ఇంటి ముందు నివాసముంటున్న సింగరేణి ఉద్యోగి గంధం శ్రీకాంత్ (32)పప్పు ఉడికిందా లేదా చూడటానికి బాధితురాలిని తన ఇంట్లోకి పిలిచి,ఆమె లోపలికి వచ్చిన వెంటనే తలుపులు మూసివేసి,వెయ్యి రూపాయలు ఇస్తాను నేను చెప్పినట్లు విను లేకుంటే నేను చంపేస్తాను అని బెదిరించాడు.ఆమె భయంతో గట్టిగా అరవడంతో చేతులతో ఇష్టం వచ్చినట్లుగా కొట్టాడు. ఇంటి సమీపంలో ఉన్న బాధితురాలి కోడలకు అరుపులు వినబడి నిందితుని ఇంటి డోర్ కొట్టడంతో,నిందితుడు వెనుక గోడ దూకి పారిపోయే ప్రయత్నం చేయగా అతన్ని పట్టుకుని దేహ శుద్ధి చేసి పోలీసులకు అప్పగించారు.ఈ ఘటనపై బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు మందమరి ఎస్సై రాజశేఖర్ తెలిపారు.

## జర్నలిస్టుల మెగా హెల్త్ క్యాంపును విజయవంతం చేద్దాం..

**ముఖ్యఅతిథిగా హాజరు కానున్న మంత్రి,ఎమ్మెల్యే**
**టీయూడబ్ల్యూజే,ఐజేయు నారాయణపేట జిల్లా అధ్యక్షులు కోయిల కొండ నారాయణరెడ్డి**

**నారాయణపేట,ఆగస్టు28(సూర్యరేఖ)** టీయూడబ్లుజే (ఐజేయూ) ఆధ్వర్యంలో జిల్లాలోని జర్నలిస్టులు,జర్నలిస్టుల కుటుంబాలకు నిర్వహిస్తున్న ఉచిత ఆరోగ్య శిబిరాన్ని విజయవంతం చేయాలని టియుడబ్ల్యూజే ఐజేయు నారాయణపేట జిల్లా అధ్యక్షులు కోయిలకొండ నారాయణరెడ్డి హెల్త్ కన్వీనర్ సంజీవ్ ప్రకాష్,లు ప్రకటనలో తెలిపారు.నారాయణపేట జిల్లా చరిత్రలో మొట్టమొదటి సారిగా జర్నలిస్టుల సంక్షేమం కోసం ఈ నెల 30 శనివారం ఉదయం 10 నుంచి సాయంత్రం 4 గంటల వరకు నారాయణపేట పట్టణంలోని ఎస్ఆర్ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో లయన్స్ క్లబ్ ఆఫ్ నారాయణపేట సహకారంతో హైద్రాబాద్ యశోద ఆస్పత్రి (మలక్ పేట్) వైద్య బృందం హాజరై కార్డియాలజీ,ఆర్థోపెడిక్,గైన కాలజి, జనరల్ మెడిసిన్,న్యూరాలజీ విభాగాలతో పాటు బీపీ,షుగ ర్,ఈసిజీ, 2డిఎకో తదితర వైద్య సేవలు అందించడం జరుగుతుందన్నారు. ఈ శిబిరానికి మంత్రి వాకిట శ్రీహరి,ఎమ్మెల్యే పర్నికారెడ్డి,జిల్లా కలెక్టర్,ఎస్పీలు హాజరవుతున్నట్లు తెలిపారు.అలాగే జర్నలిస్టుల హెల్త్ కార్డు దరఖాస్తు కోసం యూజర్ నేమ్,పాస్వర్డ్ తో అటు హెల్త్ కార్డు సేవలు అందించే ఆసుపత్రుల వివరాలు తెలపడం జరుగుతుందని, జిల్లాలోని జర్నలిస్టులు అందరూ ఈ గొప్ప అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## మెదక్ వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలించిన మంత్రి వివేక్ వెంకటస్వామి...

**అన్ని విధాల ఆదుకుంటాం**





**కొల్చారం,ఆగస్టు 28 (సూర్యరేఖ)** గత మూడు రోజుల నుంచి అకాల వర్షాలతో మెదక్ జిల్లా హవేలీ ఘన్పూర్ మండలం వివిధ గ్రామాలు వరదలు చిక్కుకున్నాయి. వరద ప్రభావిత ప్రాంతాలను ఇంచార్జి మంత్రివర్యులు డా.వివేక్ వెంకటస్వామి,ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్,మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులుగౌడ్ పరిశీలించారు.సర్దన గ్రామ ప్రజలను ముందస్తుగా పోచారం డ్యామ్ ప్రమాదాన్ని దృష్టిలో ఉంచుకొని సురక్షితంగా పునరావాస కేంద్రాలకు తరలించిన అధికారులను మంత్రి అభినందించారు.వెంకటేశ్వర గార్డెన్లో 500 మందికి,జికేఆర్ గార్డెన్లో 300 మందికి పునరావాసం కల్పించబడింది.పునరావాస కేంద్రాలను సందర్శించి ప్రజల పరిస్థితులను తెలుసుకుని అవసరమైన సదుపాయాలు అందించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం హవేలీ ఘనపూర్ మండలంలో వరదలతో తెగిపోయిన రహదారిని పరిశీలించి, వెంటనే పునరుద్ధరణ చర్యలు చేపట్టాలని సూచించారు.అదే విధంగా నీట మునిగిన వరి పొలాలను పరిశీలించి రైతులను పరామర్శించిన మంత్రి,పంట నష్టాలకు ప్రభుత్వం తక్షణ సాయం అందించే దిశగా చర్యలు తీసుకుంటుందని హామీ ఇచ్చారు.ప్రజల ప్రాణాలు,ఆస్తుల రక్షణకు ప్రభుత్వం కట్టుబడి ఉందని,ఎలాంటి ఇబ్బంది లేకుండా అన్ని రకాల సాయం అందిస్తామని భరోసా ఇచ్చారు.

# రామాయంపేట మండలమ్మంతా జలమయం





**ఎడతెరిపి లేని వర్షాలతో రోడ్లు దెబ్బతిన్నాయి..**
**ఇళ్లలోకి నీరు చేరి ఇబ్బందులు పడుతున్న ప్రజలు..**
**పలు కాలనీలోని ప్రజల అవేదన..**

**రామాయంపేట,ఆగస్టు28(సూర్యరేఖ)** గత మూడు రోజుల నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలు రామయంపేట పట్టణంతో సహా మండలంలోని పలు గ్రామాల పరిస్థితిని దారుణంగా మార్చేశాయి.పలు పాత ఇండ్లు కూలిపోవడంతో కుటుంబాలు నిరాశలు ఇలా అయ్యారు.ముఖ్యంగా బీసీ కాలనీ మూడో వార్డులో 11వ వార్డులో ఇళ్లలోకి నీరు చేరి చేరడంతో ప్రజలు బయటకు వెళ్లే పరిస్థితి లేక ఇబ్బందులు పడుతున్నారు.

**రహదారులు దెబ్బతిన్నాయి..రాకపోకలు ఆగిపోయాయి..**

వర్షాల తీవ్రతకు సిద్దిపేట రామయంపేట ప్రధాన రహదారి దెబ్బతింది.పలుచోట్ల రోడ్డు తెగిపోవడంతో వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. అక్కన్నపేట బిక్కనూరు మధ్య రైల్వే ట్రాక్ బ్రిడ్జి కూడా వర్షపు ప్రభావంతో దిగిపోవడంతో ప్రయాణికులు ఆందోళన చెందుతున్నారు.

**కాలనీవాసులు బయట గడుపుతున్న..**

రామాయంపేట పట్టణంలోని అక్కలబస్తీ 11వ వార్డులో గురువారం ఉదయం నుంచి కురుస్తున్న




వర్షాల కారణంగా డ్రైనేజీ నీరు ఇళ్లలోకి చేరి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మహిళలు, చిన్నపిల్లలు,వృద్ధులు రోడ్లపై తాత్కాలికంగా ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది.

**ప్రజల ఆవేదన..**

మా ఇళ్లలోకి ఎప్పుడైనా వర్షం వస్తే నీరు వచ్చేస్తుంది. చిన్నపిల్లలు ఎక్కడ పడితే అక్కడ ఉండాల్సి వస్తుంది.ఎన్నిసార్లు నాయకుల దృష్టికి తీసుకెళ్లినా ఎటువంటి శాశ్వత పరిష్కారం చూపలేదు"అని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేశారు.

**అధికారుల నిర్లక్ష్యం.?**

వర్షాకాలం రాగానే సమస్య పునరావృతమవుతుందని ప్రజలు చెబుతున్నారు. డ్రైనేజీలు సరిగా లేకపోవడం వల్లే ఈ సమస్య ఉత్పన్నమవుతోందని కాలనీ వాసులు అంటున్నారు. కాలనీకి కొత్త డ్రైనేజీ లైన్లు వేసి శాశ్వత పరిష్కారం చూపాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

**రాజకీయ నాయకులకు పట్టించుకోకపోతే..**

"ఇప్పటికైనా చర్యలు తీసుకోకపోతే మా సమస్యలపై పెద్దఎత్తున ఆందోళన చేస్తాం" అని కాలనీవాసులు స్పష్టం చేశారు.

# భారీ వర్షాలతో మెదక్ అప్రమత్తం





**పసుపులేరు మాయ గార్డెన్స్ వద్ద వాగులు ఉప్పొంగిపోతున్నాయి..**
**పోలీస్ పికేటింగ్ ఏర్పాటు చేయాలి..**
**మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి**
**ఎన్.డి.ఆర్.ఎఫ్ సిబ్బందిని రంగంలోకి దించాలి..**
**చిక్కుకున్న వారిని వెంటనే కాపాడాలి..**

**రామాయంపేట,ఆగస్టు28(సూర్యరేఖ)** జిల్లాలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల ప్రభావంతో వాగులు,చెరువులు నిండిపోతున్నాయి మెదక్ పట్టణంలోని పసుపులేరు,మాయ గార్డెన్స్ వద్ద ఉన్న వాగులు ఉప్పొంగిపోవడంతో స్థానిక ప్రజలు ఆ ప్రాంతాలను గుంపులుగా సందర్శిస్తున్నారు.ఈ నేపథ్యంలో ఎలాంటి అనుకోని ప్రమాదాలు సంభవించకుండా పోలీస్ పికేటింగ్ ఏర్పాటు చేయాలని మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి,జిల్లా ఎస్పీతో ఫోన్ ద్వారా విజ్ఞప్తి చేశారు. అనంతరం రామాయంపేట పట్టణంతో పాటు పలు గ్రామాలలో చలో ప్రాంతాలను సందర్శించారు. అనంతరం రామయంపేట పట్టణంలో మూడో వార్డులో కూలిన ఇళ్లను పరిశీలించారు.

**ప్రజల ఆవేదన..**

"మా కాలువలు,వాగులు పొంగిపోతోన్నాయి. పిల్లలతో బయటకు రావడానికి కూడా భయంగా ఉంది.వర్షం ఆగకపోతే ఇళ్లలో నీరు చేరే పరిస్థితి వస్తుంది.ప్రభుత్వం వెంటనే రక్షణ చర్యలు తీసుకోవాలి"అంటూ స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.కొంతమంది యువకులు వాగులు, కాలువల వద్దకు వెళ్లి వీడియోలు తీసుకుంటూ ప్రమాదానికి గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.

**అధికారుల స్పందన..**

ఈ పరిస్థితిపై జిల్లా ఎస్పీతో మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి మాట్లాడి,పోలీస్ పికేటింగ్ ఏర్పాటు చేసి ప్రజల రాకపోకలు నియంత్రించాలని,అలాగే ఎన్.డి.ఆర్.ఎఫ్ సిబ్బందిని రంగంలోకి దించి వాగుల్లో చిక్కుకున్న వారిని వెంటనే రక్షించే చర్యలు చేపట్టాలని కోరారు.జిల్లా ఎస్పీ ఈ విషయంలో తక్షణ చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు సమాచారం.

**అప్రమత్తంగా ఉండాలని సూచన..**

భారీ వర్షాల ప్రభావం తగ్గే వరకు ప్రజలు వాగులు, చెరువుల వద్దకు వెళ్లరాదని,తమ భద్రతకే ప్రాధాన్యం ఇవ్వాలని పద్మా దేవేందర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.


# రామాయంపేటలో వరద ప్రభావిత ప్రాంతాలలో పర్యటన..

**ప్రజల సమస్యలు తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి..**

**రామాయంపేట,ఆగస్టు28(సూర్యరేఖ)** రామాయంపేట పట్టణంలోని వరద ప్రభావిత కాలనీలను మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి స్వయంగా సందర్శించారు.అకస్మాత్తుగా కురిసిన భారీ వర్షాల కారణంగా పలు ప్రాంతాలు జలమయం కావడంతో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ఆమె నేరుగా ప్రజలను కలిసే తెలుసుకున్నారు. స్థానిక అధికారులను సంప్రదించి వెంటనే సహాయక చర్యలు చేపట్టాలని సూచించారు.

**"ప్రభుత్వం ముందస్తు చర్యలు తీసుకోవాలి"**
**పద్మాదేవేందర్ రెడ్డి**

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...జిల్లాలో కుండపోత వర్షాల కారణంగా చెరువులు అలుగు వెళ్లడం,కట్టలు తెగిపోవడం వంటి దారుణ పరిణామాలు చోటుచేసుకున్నాయని తెలిపారు. రాజుపేట కొత్తపల్లి బ్రిడ్జి వద్ద ముగ్గురు వ్యక్తులు

ఇరుక్కుపోయినా ప్రభుత్వం ఆలస్యంగా స్పందించిందని,దీంతో ప్రజలు ప్రాణాలకు ముప్పు వాటిల్లిందని ఆవేదన వ్యక్తం చేశారు.కలెక్టర్,ఎస్పీ స్థాయిలో టోల్‌ఫ్రీ నంబర్లు అందుబాటులో లేకపోవడం వల్ల ప్రజలు ఎవరిని సంప్రదించాలో తెలియక ఇబ్బంది పడ్డారని అన్నారు.

**ప్రజల ఆవేదన..**

వరద ప్రభావిత ప్రాంతాల్లో పాత ఇళ్లు కూలిపోవడం, రోడ్లు దెబ్బతినడం,చెరువులు పొంగిపోవడంతో రాకపోకలు పూర్తిగా దెబ్బతిన్నాయి. "ఇల్లు కూలిపోయింది.పిల్లలతో ఎక్కడికి వెళ్ళాలో తెలియడం లేదు..సహాయం చేయాలి"అని బాధిత కుటుంబాలు కన్నీళ్లు పెట్టుకున్నాయి.

**అధికారుల స్పందన..**


మాజీ ఎమ్మెల్యే సూచనలపై అధికారులు సహాయక చర్యలు వేగవంతం చేయాలని హామీ ఇచ్చారు. ప్రజలు భయాందోళనలకు గురికాకుండా సకాలంలో అర్హులందరికీ తక్షణ సహాయం అందజేస్తామని భరోసా ఇచ్చారు.

## డీజే ను సీజ్ చేసిన నారాయణపేట పోలీసులు..




**నారాయణపేట,ఆగస్టు28 (సూర్యరేఖ)** మతపరమైన ఉత్సవాలలో నారాయణపేట జిల్లా పరిధిలో డీజేలకు అనుమతి లేదని జిల్లా ఎస్పీ యోగే ష్ గౌతమ్ ఉత్తర్వుల మేరకు నారాయణపేట టౌన్ లో ఓల్డ్ బస్టాండ్ వద్ద డీజేను సీజ్ చేయడం జరిగింది. డీజే యజమాని ఈశ్వర్ ఏపీ 28వి 4212 డీసీఎం వాహనం లో డీజే పెట్టడం జరిగింది.గతం వారం రోజుల నుండి డీజేలకు అనుమతి లేదని పలు మీటింగ్లలో ఎస్పీ తెలిపిన,ఆర్డిఓ జారీ చేసిన ఆర్డర్ కాపీ ఉత్సవ కమిటీలకు ఇచ్చిన అయినా నారాయణపేటలో డీజే పెట్టడం వల్ల పోలీసులు డిజెను సీజ్ చేసి డ్రైవర్ ఓ నర్లపై కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్ఐ వెంకటేశ్వర్లు తెలిపారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలు మిలాద్ ఉన్ నబి పండుగల సందర్భంగా నారాయణపేట జిల్లా పరిధి లో డీజేలకు అనుమతి లేదని ఎవరైనా డీజేలు పెడితే,సిజ్ చేసి చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు.జిల్లా పరిధిలో డీజేలను పట్టు కోవడానికి ప్రత్యేక స్పెషల్ టీమ్స్ ఏర్పాటు చేయడం జరిగిందని అందువలన ప్రజలు సంప్రదాయ బాండ్,డప్పులు వాయిద్యాలు,చిన్న సౌండ్ బాక్సులను ఉపయోగించాలని ఎస్పీ సూచించారు.

## అకాల వర్షానికి కూలిన ఇండ్లు..



**కొల్చారం,ఆగస్టు28(సూర్యరేఖ)** ఎడతెరిపి లేకుండా గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు కొల్చారం మండల పరిధిలోని పైతర గ్రామానికి చెందిన ఎల్లుగారి శోభమ్మ ఇల్లు భారీ వర్షానికి నేలమట్టమయింది.ఈ సందర్భంగా కౌడిపల్లి డివిజన్ బ్లాక్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు ఎల్లుగారి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ... ఇండ్లు కూలిపోయిన బాధితులకు పునరావాసం కల్పించేలా కృషి చేస్తున్నామని,ప్రభుత్వం తరపున కూడా ఇల్లు మంజూరు అయ్యేలా ప్రయత్నిస్తామని తెలిపారు. మెదక్ జిల్లా రెడ్ అలెర్ట్ ఉన్నందున పురాతన ఇండ్లలో ఉన్నటువంటి ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.

## "ఉల్లాస్-అక్షర వికాసం"ఆడియో,వీడియో, పాట ఆవిష్కరణ..




**నారాయణపేట,ఆగస్టు28 (సూర్యరేఖ)** నారాయణపేట జిల్లాలోని 13 మండలాల ఎంఈఓలు కాంప్లెక్స్ హెడ్మా స్టర్లకు నిర్వహించిన రివ్యూ మీటింగ్ లో జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ ఉల్లాస్ అక్షర వికాసం ఆడియో,వీడియో పాటను ఆవిష్కరించడం జరిగింది.ఉల్లాస్ అనేది నవభారత్ సాక్షరతా కార్యక్రమం.దీనిని రాష్ట్ర ప్రభుత్వము 2022-23వ ఆర్థిక సంవత్సరం నుండి ప్రారంభించింది. పాఠశాల విద్యావకాశం కోల్పోయిన15 సంవత్సరాలు ఆ పైబడిన నిరక్షరాశ్యులకు జాతీయ విద్యావిధానానికి అనుగుణంగా ప్రాథమిక అక్షరాస్యతా ప్రాథమిక విద్యతో పాటు డిజిటల్ అక్షరాస్య కీలకమైన జీవన నైపుణ్యాలు,ఆర్థిక అక్షరాస్యత,వృత్తి నైపుణ్యాలు,నిరంతర విద్యను అందించడమే విల్లాస్ లక్ష్యం.జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం కర్ని జీహెచ్ ఎంగా పనిచేస్తున్న బాదేపల్లి వెంకటయ్యగౌడ్ ఈ పాటను రచించగా ధన్వాడ బాలుర ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న నరసింహచారి ఈపాటకు సంగీతాన్ని రూపొందించడం జరిగింది. ఈపాటను వీడియో మేకింగ్ ద్వారా రూపొందించడం జరిగింది. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...వయోజనులకు సంబంధించిన ఉల్లాస్ అక్షర వికాసం పాట అద్భుతంగా కుదిరిందని చక్కని పదాలతో వయోజ నులకు అందరికీ చేరువయ్యే విధంగా మంచి సంగీతాన్ని సమకూర్చడం జరిగింద ని,ప్రతి ఒక్కరూ వయోజను లందరూ చదువు పట్ల ఆసక్తిని కనపరచాలని ఈ పాట వయోజను లందరిలో ప్రేరణ కలిగిస్తుందని అక్షరాన్ని నేర్చుకోవాలి,అక్షర బాటలో పయనించాలి,ప్రతి ఒక్కరు విద్యావంతులు కావాలని కలెక్టర్ తెలియజేశారు.అలాగే గీతాన్ని రచించిన బాదేపల్లి వెంక టయ్యగౌడ్ ని,సంగీతాన్ని సమకూర్చిన నరసింహచారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ ప్రణయ్ కుమార్, గౌరవ జిల్లా విద్యాశాఖ అధికారి గోవిందరాజులు విద్యాశాఖ సెక్టోరియల్ అధికారులు, మండల విద్యాధికారులు,కాంప్లెక్స్ ప్రధానోపా ధ్యాయులు పాల్గొన్నారు.

## బిగ్‌బాస్ 9 షురూ..

## ఈసారి రెండు ఇళ్లు, బిగ్‌బాసే మారుతున్నాడు!




బుల్లితెర ప్రేక్షకుల ఎదురుచూపులకు శుభం కార్డు పడనుంది. తెలుగు బిగ్‌బాస్ 9 షోకి రంగం సిద్ధమైంది. వచ్చేవారమే బిగ్‌బాస్ ప్రారంభం కానుంది. ఈ మేరకు తాజాగా ప్రోమో రిలీజైంది. సెప్టెంబర్ 7న బిగ్‌బాస్ 9 ప్రారంభం కాబోతుందని ప్రకటించింది. ఈసారి కూడా కింగ్ నాగార్జునే ఈ రియాలిటీ షోకి వ్యాఖ్యాతగా వ్యవహరించనున్నాడు. 9వ సీజన్ కావడంతో ప్రోమోలో నవగ్రహాలను చూపించారు. అలాగే ఈసారి రెండు హౌస్‌లు ఉంటాయన్నారు. ఒకటి సెలబ్రిటీల కోసం.. మరొకటి కామన్ మ్యాన్ కోసం అని తెలుస్తోంది. అలాగే బిగ్‌బాస్‌నే మారుస్తున్నట్లు చెప్పాడు నాగ్. అంటే బిగ్‌బాస్ వాయిస్ మారొచ్చని తెలుస్తోంది.

**అగ్నిపరీక్ష**

ఇప్పటికే కామన్ మ్యాన్ కోసం సెలక్షన్ జరుగుతోంది. హాట్‌స్టార్‌లో అగ్నిపరీక్ష అనే షో నిర్వహిస్తున్నారు. ఇందులో దాదాపు 15 మంది సెలక్టయ్యారు. వారికి రకరకాల గేమ్స్ పెడుతున్నారు. నచ్చినవారికి ఓట్లేసుకోమని ఆప్షన్ కూడా ఇచ్చారు. ఓట్లు ఎక్కువ వచ్చిన ఒకరిద్దరు కంటెస్టెంట్లను హౌస్‌లోకి పంపించవచ్చని తెలుస్తోంది. అలాగే అగ్నిపరీక్ష షో జడ్జిలైన బిందు మాధవి, నవదీప్, అభిజిత్.. ఇద్దరు, ముగ్గురు కంటెస్టెంట్లను సెలక్ట్ చేసి డైరెక్ట్‌గా పంపించవచ్చని భోగట్టా! మరి హౌస్‌లోకి ఎవరెవరు వెళ్తారో తెలియాలంటే వచ్చేవారం దాకా ఆగాల్సిందే!

## బాలకృష్ణ అఖండ 2 వాయిదా..

## ఓజీతో పోటీ ఉండకూడదనేనా?



టాలీవుడ్ సినీ జనాలతోపాటు వరల్డ్‌వైడ్‌గా తెలుగు మూవీ లవర్స్ ఆసక్తిగా ఎదురుచూస్తున్న ప్రాజెక్టుల్లో ఒకటి అఖండ 2 బాలకృష్ణ బోయపాటి శీను క్రేజీ కాంబోలో విడుదలై బాక్సాఫీస్‌ను షేక్ చేసిన అఖండకు సీక్వెల్‌గా వస్తున్న విషయం తెలిసిందే. ఈ చిత్రాన్ని 2025 సెప్టెంబర్ 25న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల చేస్తున్నట్టు మేకర్స్ ఇప్పటికే ప్రకటించారు. అయితే రోజులు లెక్కపెట్టుకుంటున్న అభిమానులకు నిరాశ కలిగించే వార్త ఒకటి షేర్ చేశారు మేకర్స్. అఖండ 2 అనుకున్న సమయానికి రావడం లేదు. అవును మీరు చదివింది.. విన్నది నిజమే. పవన్ కల్యాణ్ నటిస్తోన్న ఓజీ సెప్టెంబర్ 25న విడుదలవుతుందని తెలిసిందే. ఈ నేపథ్యంలో పవన్ కల్యాణ్‌తో పోటీ ఉండొద్దనే బోయపాటి టీం ఇలాంటి నిర్ణయం తీసుకుని ఉంటుందని నెట్టింట చర్చ నడుస్తుండగా.. దీనిపై అధికారికంగా మేకర్స్ క్లారిటీ ఇచ్చేశారు. మూవీ ప్రకటించినప్పటి నుంచి ఇండియన్ సినీ ఇండస్ట్రీలో వన్ ఆఫ్ ది మోస్ట్ ఎవెయిటెడ్ ప్రాజెక్టుగా నిలుస్తోంది అఖండ 2. విడుదలైన అన్ని భాషల్లో టీజర్ సెన్సేషన్ క్రియేట్ చేస్తోంది. టీజర్ సినిమాను మరో లెవల్‌కు తీసుకెళ్లింది. ఈ నేపథ్యంలో ప్రేక్షకుల అంచనాలకు ఏ మాత్రం తగ్గకుండా ఉండేందుకు బెస్ట్ అవుట్ పుట్ ఇవ్వడం కోసం మరింత సమయం కావాల్సి ఉంది. రీరికార్డింగ్, వీఎఫ్ఎక్స్, పోస్ట్ ప్రొడక్షన్ పనుల కోసం టీం నిరంతరం అవిశ్రాంతంగా శ్రమిస్తోంది. ఫస్ట్ పార్టును మించిన సక్సెస్ అందుకునేలా సినిమాను రెడీ చేసేందుకు విడుదల తేదీని మారుస్తున్నాం. కొత్త తేదీని త్వరలోనే ప్రకటిస్తామని తెలియజేశారు. ప్రేక్షకుల ఎదురుచూపులకు సరిపడే వినోదాన్ని అందించేందుకు రెడీ అవుతున్నామని సుదీర్ఘ సందేశాన్ని మూవీ లవర్స్, అభిమానులతో షేర్ చేసుకున్నారు మేకర్స్. అఖండ 2 రావాలంటే మరికొన్ని రోజులు ఆగాల్సిందే.

## గొడవ చేయాలనుకోవట్లేదు.. కానీ, అందుకే తెలుగు సినిమాలు చేయట్లేదు



ఆనంద్ మూవీతో హీరోయిన్‌గా తెలుగు తెరకు పరిచయమైంది కమలినీ ముఖర్జీ. స్టైల్, గోదావరి, గమ్యం, గోపి గోపిక గోదావరి.. ఇలా పలు సినిమాల్లో కథానాయికగా నటించింది. చివరగా తెలుగులో గోవిందుడు అందరివాడేలే సినిమాలో కనిపించింది. ఆ తర్వాత రెండు పరభాషా చిత్రాలు చేసిన ఆమె 2016 నుంచి ఇండస్ట్రీకి పూర్తిగా దూరమైంది. తాజాగా తను ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. తెలుగులో నేను అన్ని రకాల ఎమోషన్స్ ఉండే అమ్మాయిగా నటించాను. చాలా సినిమాల్లో నేను అమ్మానాన్న లేని అనాథగానే కనిపించాను. బలమైన స్త్రీ పాత్రలు చేశాను. అదే సమయంలో చాలా సున్నితమైన అమ్మాయిగానూ కనిపించాను. కానీ, రానురాను అలాంటి బలమైన క్యారెక్టర్లు నాకు టాలీవుడ్‌లో రాలేదు. గోవిందుడు అందరివాడేలే సినిమాలో నాకు సరైన ప్రాముఖ్యత లేదనిపించింది. మూవీ పూర్తయ్యాక నేను పోషించిన పాత్ర చూసుకుని నాకే ఇబ్బందిగా అనిపించింది. బాధపడ్డాను కూడా! దానికోసం నేను గొడవపడాలని, రచ్చ చేయాలని అనుకోలేదు. అందుకే.. గోవిందుడు అందరివాడేలే తర్వాత తెలుగు సినిమాలు చేయకూడదని నిర్ణయించుకుని టాలీవుడ్‌కు దూరంగా ఉన్నాను. అలా అని నాకు ఎవరిపైనా కోపం లేదు. సినిమాలో చాలా జరుగుతుంటాయి. దర్శకుడు ఓ సీన్ చేయమంటారు. తీరా అది అవసరం లేదనో, బాగోలేదనో దాన్ని ఎడిటింగ్‌లో తీసేస్తుంటారు. ఆ విషయాన్ని మాకు చెప్పరు. ఒక మాటైనా చెప్పకుండా మన సీన్, డైలాగులు తీసేస్తే బాధనిపిస్తుంది. దాన్ని నేను లైట్ తీసుకోలేను. బాధగా అనిపించడంతో తెలుగు సినిమా నుంచి తప్పుకుని ఇతర భాషల్లో చేశాను. మలయాళ మూవీ పులి మురుగన్(2016) తర్వాత నాకు పెళ్లయింది. అందుకే సినిమాలకు దూరంగా ఉన్నాను. చిన్నప్పుడు చదువుకే కేటాయించాను. పెద్దయ్యాక సినిమాలు చేశాను. ఇప్పుడు భార్యగా కుటుంబాన్ని చూసుకోవాలనుకున్నాను అని కమలినీ ముఖర్జీ చెప్పుకొచ్చింది.



## 'గోలీసోడా' డైరెక్టర్‌తో రాజ్ తరుణ్ మూవీ.. ట్రైలర్ రిలీజ్

'గోలీసోడా', గోలీసోడా-2 చిత్రాల దర్శకుడు,ప్రముఖ కెమెరామెన్ విజయ్ మిల్టన్ దర్శకత్వంలో గోలీసోడా ఫ్రాంఛైజీ లో భాగంగా గోలీసోడాలోని స్పిరిట్‌ను.. ఆ లెగసీని కంటిన్యూ చేస్తూ ఓ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. తెలుగు, తమిళ భాషల్లో ద్వి భాషా చిత్రగా తెరకెక్కుతోన్న ఈ సినిమాలో రాజ్ తరుణ్ కథానాయకుడు. ఆయన చిత్రంతో తమిళంలోకి ఎంట్రీ ఇస్తున్నారు. సునీల్, వేదన్, భారత్, అమ్ము అభిరామి, కిషోర్, జెఫ్రీరి, భరత్ శ్రీని, పాల డబ్బా, విజిత తదితరులు ఈ చిత్రంలో ముఖ్యపాత్రల్లో నటిస్తున్నారు. రఫ్ నోట్ ప్రొడక్షన్స్ సంస్థ నిర్మాణంలో జరుపుకుంటోన్న ఈ చిత్రానికి వినాయక చవితి పర్వదినాన 'గాడ్స్ అండ్ సోల్జర్'గా టైటిల్‌ని ఫిక్స్ చేసి ఈ చిత్రానికి సంబంధించిన టైటిల్ టీజర్‌ను విడుదల చేశారు మేకర్స్.. ప్రముఖ తమిళ కథానాయకులు విజయ్ సేతుపతి, విజయ్ ఆంటోని, ఆర్యలతో పాటు మాస్ కా దాస్ విశ్వక్‌సేన్ తమ ఎక్స్ అకౌంట్ వేదికగా టైటిల్‌ను ట్విట్ చేసి శుభాకాంక్షలు అందజేశారు. దర్శకుడు విజయ్ మిల్టన్ మాట్లాడుతూ " గోలీసోడాలోని రఫ్‌నెస్‌ను, న్యూ చాప్టర్‌లో ఈ సినిమాలో ఆడియన్స్ చూడబోతున్నారు. ఈ టైటిల్ టీజర్‌కు మంచి స్పందన వస్తోంది. సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ టీజర్‌తో మా సినిమాపై ఆడియన్స్‌లో ఎక్స్‌పెక్టేషన్స్ పెరిగాయి. తప్పకుండా మా చిత్రం తెలుగు, తమిళ భాషల్లో అందరి అంచనాలను అందుకుంటుంది. ఈ సందర్భంగా మా టైటిల్ టీజర్‌ను తమ సోషల్ మీడియాలో షేర్ చేసి మమ్ములను సపోర్ట్ చేసిన అందరికి ధన్యవాదాలు' అన్నారు. రాజతరుణ్, సునీల్, వేదన్, భారత్, అమ్ము అభిరామి, కిషోర్, జెఫ్రీరి, భరత్ శ్రీని, పాల డబ్బా, విజిత తదితరులు ముఖ్యపాత్రల్లో నటిస్తున్న ఈ చిత్రానికి శ్యామ్ సీఎస్ సంగీతం అందిసున్నాడు.



## ఇదేదో విచిత్రంగా ఉందిగా.. ప్రభాస్ తండ్రిగా స్టార్ హీరో

ప్రభాస్ స్పీడ్ చూస్తుంటే మెంటలెక్కుతుంది.. 'సలార్', 'కల్కి' విజయాలతో ఊపు మీద ఉన్న రెబల్ స్టార్ గ్యాప్ లేకుండా వరుస సినిమాలతో అభిమానులను ఆనందపరిచేస్తున్నారు. భారీ హిట్‌లతో మంచి ఉత్సాహం అందిపుచ్చుకున్న ప్రభాస్ తన కెరీర్‌లో మరింత దూసుకుపోతున్నాడు. 'సలార్' విజయం, ఆ తర్వాత 'కల్కి 2898 ఏ.డి.' లాంటి పాన్-ఇండియా బ్లాక్‌బస్టర్ ప్రభాస్ ఖాతాలో చేరడంతో అభిమానుల ఆనందానికి కూడా అవధులు లేకుండా పోయాయి. కల్కి సినిమా రూ.1000 కోట్లకుపైగా వసూళ్లు సాధించి ఇండస్ట్రీలో సంచలనంగా నిలిచింది. ఇప్పుడు ప్రభాస్ 'రాజా సాబ్' అనే సినిమా కోసం షూటింగ్ చేస్తున్నాడు. మారుతి దర్శకత్వంలో రూపొందుతున్న ఈ హారర్ ఎంటర్టైనర్‌లో ప్రభాస్ డ్యూయల్ రోల్‌లో కనిపించనున్నాడు. ప్రస్తుతం షూటింగ్ చివరి దశలో ఉంది. ఈ సినిమాను జనవరి 9న విడుదల చేయనున్నట్టు సమాచారం. రాజా సాబ్ తర్వాత ప్రభాస్ సందీప్ రెడ్డి వంగ దర్శకత్వంలో 'స్పిరిట్' అనే సినిమాలో నటించనున్నాడు. ఇప్పటికే టైటిల్ ఫిక్స్ కాగా, ఇందులో ప్రభాస్ పోలీస్ ఆఫీసర్ పాత్రలో కనిపించనున్నాడు. ఈ సినిమాపై ఇప్పుడో ఆసక్తికరమైన వార్త ఇండస్ట్రీలో హల్చల్ చేస్తోంది. స్పిరిట్‌లో ప్రభాస్ తండ్రి పాత్రలో మెగాస్టార్ చిరంజీవి కనిపించబోతున్నారని టాక్. స్పిరిట్ కథలో హీరో తండ్రి పాత్రకు చాలా ప్రాధాన్యత ఉన్నట్టు సమాచారం. యానిమల్ సినిమాలో అనిల్ కపూర్ రణబీర్ తండ్రిగా ఎలా ఆకట్టుకున్నాడో గుర్తుండే ఉంటుంది. అలాగే స్పిరిట్‌లోనూ ఆ స్థాయిలో ఒక పవర్‌ఫుల్ ఫాదర్ రోల్ ఉండబోతుందని, ఆ పాత్ర కోసం చిరంజీవిని సంప్రదిస్తున్నారని ఇండస్ట్రీలో చర్చ. సందీప్ రెడ్డి వంగ ..చిరంజీవిని కలిసేందుకు ప్రయత్నిస్తున్నారట. మెగాస్టార్ ఒప్పుకుంటే ఇది టాలీవుడ్‌లోని మరో భారీ కలయికగా నిలిచే అవకాశం ఉంది. ఈ వార్తపై ఎలాంటి అధికారిక ప్రకటన అయితే లేదు. కానీ చిరు %-% ప్రభాస్ లాంటి ఇద్దరు స్టార్‌లను ఒకే ఫ్రేమ్‌లో చూడాలనేది అభిమానుల కల. ఈ వార్త నిజమైతే, స్పిరిట్ సినిమాపై ఆసక్తి మరింత రెట్టింపు అవుతుంది. ప్రస్తుతం చిరంజీవి .. విశ్వంభర, మన శంకర్ వర ప్రసాద్ గారు చిత్రాలతో బిజీగా ఉన్నారు. ఇందులో విశ్వంభర వచ్చే ఏడాది సమ్మర్‌కి రానుండగా, మన శంకర్ వరప్రసాద్ గారు సంక్రాంతికి రానుంది.

Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,